

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 29, అక్టోబర్ 2026 16 పేజీలు

రక్తదానం చేయండి.. ప్రాణాలు కాపాడండి



2లో

మద్యం.. జోరు



కరీంనగర్, ప్రభాతవార్త, ప్రతినిధి : కరీంనగర్ జిల్లా లోని గ్రామాల్లో వందలాది బెల్ట్ షాపుల్లో అక్రమ మద్యం విక్రయాలు జోరుగా కొనసాగుతు న్నాయి. .అధికారిక మద్యం దుకాణాలకు ధీటుగా గ్రామాల్లో జరుగుతున్నా యి. పలు ప్రాంతాల్లో అనధికారికంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా యని, అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా మామూలుగా తీసుకుం టున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో రెండు నుంచి మూడు వరకు బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని, ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అందుబాటులో ఉంటోందని ప్రజలు అంటున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెళ్లడంతో పేద కుటుంబాలు రోడ్డున పడటంతో పాటు యువత తాగుడుకు బానిస అవుతున్నారు.

బెల్ట్ తీసేది ఎప్పుడు... 2లో

- గ్రామాల్లో అడ్డగోలుగా బెల్ట్ షాపులు.
- మామూలుగా తీసుకుంటున్న ఎక్సైజ్ అధికారులు
- మద్యానికి బానిస అవుతున్న యువత
- రోడ్డున పడుతున్న కుటుంబాలు
- రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న బెల్ట్ షాపులు
- బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలంటున్న జనం

కరువు జాబితాలో
కరీంనగర్‌కు అన్యాయం

- అర్హత ఉన్న మండలాలను విస్మరించారు.
- ఎంపికకు ప్రాతిపదిక ఏమిటో వెల్లడించాలి.
- రైతులకు అన్యాయం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



2లో

కరీంనగర్, ప్రతినిధి ప్రభాతవార్త : కరువు మండలాల ఎంపికలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి అన్యాయం జరిగిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యధిక లోటు వర్షపాతం నమోదైన అనేక మండలాలను జాబితాలో చేర్చకుండా మొక్కుబడిగా ప్రకటన చేశారని విమర్శించారు. 35 శాతం వర్షపాతం లోటు ఉన్న మండలాలు సైతం కరువు జాబితాలో లేకపోవడం బాధాకరమన్నారు. కరువు మండలాల ఎంపికలో వివక్ష ఎందుకని ప్రశ్నించారు.

సూపర్ ఎల్‌నినో.. ముందస్తు ప్రణాళిక..!



- యాసంగిలో ప్రత్యామ్నాయ పంటలకే ప్రాధాన్యం
- రైతులను అప్రమత్తం చేయాలి..
- నీటిని పొదుపుగా వాడాలి
- తాగునీటి భద్రత, సౌర విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి
- 311 కేంద్రాల్లో 2.75 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

2లో

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సూపర్ ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తుగా సిద్ధం కావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశించారు. వాతావరణ పరిస్థితులు, వర్షాభావం, పడిపోతున్న భూగర్భ జలమట్టాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయం, తాగునీరు, విద్యుత్, ధాన్యం కొనుగోళ్లపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. రైతులకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని, వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే అవసరమైన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. బుధవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్, డీసీపీ రాంరెడ్డితో కలిసి వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.

సూపర్ ఎల్‌నినో.. ముందస్తు ప్రణాళిక!

యాసంగిలో ప్రత్యామ్నాయ పంటలకే ప్రాధాన్యం

రైతులను అప్రమత్తం చేయాలి.. నీటిని పొదుపుగా వాడాలి

తాగునీటి భద్రత, సౌర విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి

311 కేంద్రాల్లో 2.75 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సూపర్ ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తుగా సిద్ధం కావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశించారు. వాతావరణ పరిస్థితులు, వర్షాభావం, పడిపోతున్న భూగర్భ జలమట్టాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయం, తాగునీరు, విద్యుత్, ధాన్యం కొనుగోళ్లపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. రైతులకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని, వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే అవసరమైన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. బుధవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్, డీసీపీ రాంరెడ్డితో కలిసి వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.

పడిపోతున్న భూగర్భ జలాలు.. పంటల మార్పు తప్పనిసరి

జిల్లాలో వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదల ఆందోళన కలిగిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత ఖరీఫ్‌లో పంటలను కాపాడేందుకు ఎస్సారెస్పీ నుంచి నీటిని విడుదల చేయించినప్పటికీ, రానున్న యాసంగిలో సాగునీటి లభ్యతపై అనిశ్చితి నెలకొందన్నారు. ఎస్సారెస్పీతో పాటు ఇతర ప్రాజెక్టుల నుంచి సాగునీరు అందించే పరిస్థితులు పరిమితంగా ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు.

అక్టోబర్‌లో చుక్క వాన లేదు

జిల్లాలో వర్షపాతం లోటు, భూగర్భ జలాల పరిస్థితిని కలెక్టర్ కోయ శ్రీహర్ష వివరించారు. జూన్ నుంచి అక్టోబర్ వరకు 863 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, సాధారణంతో పోలిస్తే ఎనిమిది శాతం లోటు ఉందని తెలిపారు. జూలైలో సాధారణం కంటే 42 శాతం అధిక వర్షపాతం నమోదవగా, ఆగస్టులో 51 శాతం లోటు నమోదైందన్నారు. అక్టోబర్‌లో జిల్లాలోని 14 మండలాల్లో సాధారణంగా 75.3 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా, ఇప్పటివరకు ఒక్క మిల్లీమీటరు కూడా నమోదు కాలేదని వివరించారు. దీంతో సగటు భూగర్భ జలమట్టం 5.31 మీటర్లకు పడిపోయిందని, గత ఏడాది అక్టోబర్‌తో పోలిస్తే 1.41 మీటర్ల మేర లోతుకు చేరిందని చెప్పారు. ఎలిగేడు, పెద్దపల్లి, అంతర్గాం, శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల్లో భూగర్భ జలమట్టం రెండు మీటర్లకు పైగా తగ్గిందని వెల్లడించారు.

యాసంగిలో 1.53 లక్షల ఎకరాల్లో సాగు అంచనా

2026-27 యాసంగి సీజన్‌లో జిల్లాలో సుమారు 1,53,586 ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. మరో 90,015 ఎకరాలు బీడుగా మిగిలే పరిస్థితి ఉందన్నారు. అధిక నీటి వినియోగం ఉండే వరి సాగును తగ్గించి, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని 1,490 ఎకరాలకు పెంచేందుకు సూక్ష్మసేద్యం, మల్చింగ్ విధానాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

మొక్కజొన్న, శనగల సాగుతో మేలు

యాసంగిలో వరికి బదులుగా మొక్కజొన్న, శనగ వంటి పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు సూచించారు. ప్రస్తుతం వ్యవసాయానికి రోజుకు 12 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. బోరుబావుల్లో నీరు అందుబాటులో ఉన్న రైతులు వరి సాగును తగ్గించి



మొక్కజొన్న వైపు మళ్లితే అదే నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించే అవకాశం ఉంటుందన్నారు. శనగ సాగుకు తక్కువ నీరు అవసరమవుతుందని వివరించారు.

తాగునీటికి ఢోకా లేకుండా చర్యలు

రానున్న ఏడాది కాలంలో గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి కొరత రాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి ఆవాసానికి తాగునీరు అందేలా శాఖల మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. వాహనాలు శుభ్రం చేయడం, తోటలకు నీరు పెట్టడం వంటి అవసరాలకు తాగునీటిని వృథా చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నీటి నిల్వలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని పొదుపుగా వినియోగించుకోవాలన్నారు.జిల్లాకు మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాకు అవసరమైన నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. శ్రీపాద ఎల్లంపల్లి జలాశయంలో 17.62 టీఎంసీల నీరు ఉండగా, జిల్లాకు ఏడాదికి 1.85 టీఎంసీల నీరు అవసరమవుతుందని చెప్పారు. ప్రస్తుత నిల్వలతో సుమారు 285 రోజులపాటు బల్క్ నీటి సరఫరా చేయవచ్చన్నారు. జిల్లాలోని 373 గ్రామీణ ఆవాసాల్లో 353 చోట్ల తాగునీటి సరఫరా సంతృప్తికరంగా ఉందని వెల్లడించారు. ఓదేడు, దర్యాపూర్, వెంకటేశ్వరపల్లి ప్రాంతాల్లో పైపులైన్ లీకేజీలపై పర్యవేక్షణ కొనసాగుతోందని, ధర్మారం మండలంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.అవసరమైతే ప్రాజెక్టుల డెడ్ స్టోరేజీ నుంచి తాగునీటిని తరలించేందుకు కూడా ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్ సూచించారు. ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించాలని కోరారు.

ఇళ్లపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు ప్రోత్సాహం

విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలని మంత్రి సూచించారు. పజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు ముందుగా తమ ఇళ్లపై ప్యానెళ్లు ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. యాసంగిలో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున సుగ్లాంపల్లి, కమాన్‌పూర్, ధర్మారం ప్రాంతాల్లో మంజూరైన 132 కేవీ విద్యుత్ పనులను త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు.

311 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు

రైతులకు మద్దతు ధర అందేలా ధాన్యం కొనుగోళ్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రైవేటు వ్యాపారులు మద్దతు ధర కంటే తక్కువ చెల్లించే పరిస్థితుల్లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించాలని సూచించారు. కమీషన్ల కారణంగా సహకార సంఘాలు, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.2026-27 ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు నవంబర్ రెండో వారంలో ప్రారంభం కానున్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 311 కేంద్రాల ద్వారా 2,75,316 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, మున్సిపల్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



రక్తదానం చేయండి

ప్రాణాలు కాపాడండి

రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా రక్తదాన శిబిరం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగలను స్మరిస్తూ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బ్లడ్ డొనేషన్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరుకావడం జరిగింది.ఈ సందర్భంగా వివిధ సర్కిళ్ల సి. ఐ లు ఎస్.ఐ మరియు పోలీస్ సిబ్బంది, యువత స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ప్రతీ సంవత్సరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాకు నిర్వహిస్తున్నామన్నారు. పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా, నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పోలీస్ అదికారులను అభినందించారు.ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియో గించాలి ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు, వర్షపాతంలో హెచ్చుతగ్గులు చోటుచేసుకునే అవకాశాల దృష్ట్యా ప్రజలు నీరు, విద్యుత్ వినియోగంలో పొదుపు పాటించాలని ఎస్పీ సూచించారు.రోజువారీ జీవితంలో చిన్నచిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా నీటి వృథాను, విద్యుత్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రజలందరూ నీరు, విద్యుత్ పొదుపును జీవితంలో భాగంగా చేసుకోవాలని పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు పురుషోత్తం రెడ్డి, డి ఎం హెచ్ ఓ సుజాత, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, ఇన్స్పెక్టర్ సుధాకర్, కరుణాకర్,రాజ్ కుమార్, తిరుపతి, వేణు, సైదులు , మరియు ఎస్.ఐ లు,పోలీస్ సిబ్బంది, యువత, పాల్గొన్నారు.

కరువు జాబితాలో కరీంనగర్‌కు అన్యాయం

అర్హత ఉన్న మండలాలను విస్మరించారు.

ఎంపికకు ప్రాతిపదిక ఏమిటో వెల్లడించాలి.

రైతులకు అన్యాయం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్.

కరీంనగర్, ప్రతినిధి ప్రభాతవార్త : కరువు మండలాల ఎంపికలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి అన్యాయం జరిగిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యధిక లోటు వర్షపాతం నమోదైన అనేక మండలాలను జాబితాలో చేర్చకుండా మొక్కుబడిగా ప్రకటన చేశారని విమర్శించారు. 35 శాతం వర్షపాతం లోటు ఉన్న మండలాలు సైతం కరువు జాబితాలో లేకపోవడం బాధాకరమన్నారు. కరువు మండలాల ఎంపికలో వివక్ష ఎందుకని ప్రశ్నించారు.ఆరు నియోజకవర్గాల్లో కరువు పరిస్థితులు కనిపించడం లేదా?హుస్నాబాద్, వేములవాడ, సిరిసిల్ల, మానకొండూరు, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల పరిధిలోని అనేక మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని బండి సంజయ్ పేర్కొన్నారు. పొలాలు బీళ్లుగా మారి రైతులు ఇబ్బందులు పడుతుండటంతోపాటు తాగునీటి సమస్యలు ఎదురవుతున్నా



అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడితే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని అన్నారు. నిధులు ఖర్చు చేయాల్సి వస్తుందనే ఉద్దేశంతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మండలాలను విస్మరించారా అని ప్రశ్నించారు. ఇక్కడి నుంచి అత్యధిక మండలాలు కరువు జాబితాలో చోటు పొందేందుకు అర్హత కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. ఎంపిక ప్రమాణాలు వెల్లడించాలిరాష్ట్రంలోని అన్ని మండలాల్లో వర్షపాతం, సాగు విస్తీర్ణం, పంటల పరిస్థితుల ను ఒకే విధమైన ప్రమాణాలతో పరిశీలించారా అని బండి సంజయ్ ప్రశ్నించారు. కరువు మండలాల ఎంపికకు ఉపయోగించిన అధికారిక గణాంకాలు, ప్రమాణాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. జాబితాలో లేని మండలాల్లో పంట నష్టం, నేలలో తేమ, భూగర్భ జలాల పరిస్థితులను పరిశీలించారా? రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్నారా? అని నిలదీశారు.రాష్ట్ర సగటు వర్షపాతాన్ని మాత్రమే ప్రాతిపదికగా తీసుకోకుండా ప్రతి మండలంలోని వర్షపాతం లోటు, పంటల పరిస్థితిని విడివిడిగా అంచనా వేయాలని సూచించారు. ఒక మండలంలో వర్షం కురిసిందని పక్క మండలంలోనూ అదే పరిస్థితి ఉందని భావించడం శాస్త్రీయ పద్ధతి కాదన్నారు.అర్హులైన మండలాలను జాబితాలో చేర్చాలిప్రతి మండలానికి సంబంధించిన వర్షపాతం లోటు, సాగు విస్తీర్ణం, పంటల పరిస్థితి, నేలలో తేమ, భూగర్భ జలాల వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. సర్వేలో మినహాయించిన గ్రామాలు, మండలాల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించాల న్నారు. అర్హత ఉన్న మండలాలు జాబితాలో మినహాయించబడినట్లు తేలితే నిబంధనల ప్రకారం వాటిని చేర్చాలని కోరారు.రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి వాస్తవ పరిస్థితుల ఆధారంగా కరువు మండలాలను గుర్తించాలని, ప్రభావిత రైతులకు అర్హత మేరకు సహాయక చర్యలు అందించాలని అన్నారు. పేదలకు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించాలని పేర్కొన్నారు. రైతులు, పేదలకు అన్యాయం జరిగితే తీవ్ర పరిణామాలు తప్పవని బండి సంజయ్ హెచ్చరించారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి...

వార్షిక తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసులు, ట్రాఫిక్ నిబంధనల అమలు, రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలపై సమీక్షించారు.పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లు, ఈచలాన్ విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించిన వివరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాలు, బస్టాండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపేవారు, అతివేగంగా ప్రయాణించేవారు, రాంగ్ రూట్‌లో వాహనాలు



నడిపేవారు, ట్రిపుల్ రైడింగ్ చేసేవారు, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులు, సీట్ బెల్ట్ ధరించని వాహనదారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మైనర్లు వాహనాలు నడపకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై నిరంతర తనిఖీలు చేపట్టాలని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం సిబ్బంది ఉన్నారు.

మద్యం జోరు..

బెల్ట్ తీసేది ఎప్పుడు.

గ్రామాల్లో అడ్డగోలుగా బెల్ట్ షాపులు.

మామూలుగా తీసుకుంటున్న ఎక్సైజ్ అధికారులు

మద్యానికి బానిస అవుతున్న యువత

రోడ్డున పడుతున్న కుటుంబాలు

రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న బెల్ట్ షాపులు

బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలంటున్న జనం

కరీంనగర్, ప్రభాతవార్త, ప్రతినిధి : కరీంనగర్ జిల్లా లోని గ్రామాల్లో వందలాది బెల్ట్ షాపుల్లో అక్రమ మద్యం విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. .అధికారిక మద్యం దుకాణాలకు ధీటుగా గ్రామాల్లో జరుగుతున్నాయి. పలు ప్రాంతాల్లో అనధికారికంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా మామూలుగా తీసుకుంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో రెండు నుంచి మూడు వరకు బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని, ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అందుబాటులో ఉంటోందని ప్రజలు అంటున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెళ్లడంతో పేద కుటుంబాలు రోడ్డున పడటంతో పాటు యువత తాగుడుకు బానిస అవుతున్నారు. రోజువారి కూలీ పనులు చేసుకునే పేదలు పొద్దంతా మద్యం సేవిస్తూ బెల్ట్ షాప్ ల వద్ద ఉంటున్నారు. కూలీ పనులకు వెళ్లకపోవడంతో కుటుంబాల పోషణ భారంగా మారుతుంది. కుటుంబ సభ్యులు కూలి నాలి చేసుకొని సంపాదించిన డబ్బును సైతం, మద్యానికి బానిస అయిన వారు తాగుడుకు తగిలేస్తున్నారు. కుటుంబ సభ్యులతో గొడవపడి డబ్బులు తీసుకుంటున్నారు. కూలీపనులు చేసుకుని కుటుంబాలను పోషించే పేద, మధ్యతరగతి ప్రజలు సంపాదించిన డబ్బులో కొంత మరోవైపు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాల ముప్పు పెరుగుతోంది. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైతే కుటుంబానికి ఆధారమైన వ్యక్తిని కోల్పోయే పరిస్థితి ఏర్పడటంతో పాటు కుటుంబం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. గ్రామాల్లో మద్యం సులభంగా అందుబాటులో ఉండటంతో యువత కూడా మద్యం వైపు ఆకర్షితులయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన యువత మద్యానికి బానిసవుతున్నారు.

ఎక్సైజ్ శాఖ నిఘా ఎక్క?

మద్యం దుకాణాల నుంచి బెల్ట్ షాపులకు రోజు వందలాది బాటిల్ అక్రమ రవాణా జరుగుతుంది. బెల్ట్ దుకాణాల నిర్వహకులు అధిక ధరలను వసూలు చేయడంతో పేదలు నష్టపోవాల్సి వస్తుంది. బెల్ట్ షాపుల నిర్వహణను అడ్డుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరించడం పై పలు ఆరోపణల వ్యక్తం అవుతున్నాయి. అధికారుల కనుసన్నలోనే ఈ అక్రమ దం దా కొనసాగుతుందని విమర్శలు వస్తున్నాయి జిల్లా లోని గ్రామాల్లో బెల్ట్ షాపుల ఎక్సైజ్ శా ఖఅధికారులు క్రమం తప్పకుండా దాడులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. అక్కడక్కడా తనిఖీలు జరిగినా అవి నిరంతరంగా కొనసాగకపోవడంతో మళ్లీ బెల్ట్ షాపులు యథావిధిగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. . బెల్ట్ షాపుల సంఖ్య, మద్యం విక్రయాల పరిమాణం, అధికారులు నిర్వహించిన తనిఖీలు, నమోదైన కేసులపై సంబంధిత శాఖ అధికారుల నుంచి స్పష్టమైన వివరాలు రావాల్సి ఉంది.

మంత్రి దృష్టి సారించాలంటున్న జిల్లా ప్రజలు

జిల్లా లో బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి సారించి, అనధికారిక మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామస్థాయిలో మద్యం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నారు. పేద. కుటుంబాల సంపాదన మద్యం బారిన పడకుండా, గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరుకు అడ్డుకట్ట పడేలా ఎక్సైజ్ శాఖ అధికారులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. జిల్లా లో పెరుగుతున్న బెల్ట్ షాపులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.



పోలీసు ఉద్యోగార్థులకు ప్రోత్సాహం..

మెగా మాక్ ప్రిలిమ్స్ విజేతలకు నగదు పురస్కారాలు

యువశక్తి పెద్దపల్లి ఆధ్వర్యంలో మెగా మాక్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ - 2026 నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పోలీసు ఉద్యోగాల సాధనకు సిద్ధమవుతున్న యువతను ప్రోత్సహించేందుకు యువశక్తి పెద్దపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా మాక్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ - 2026లో ప్రతిభ కనబరిచిన విజేతలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నగదు బహుమతులు అందజేశారు. పరీక్షలో మొదటి బహుమతిగా రూ.10,000, రెండవ బహుమతిగా రూ.5,000,



మూడవ బహుమతిగా రూ.2,000 చొప్పున ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభ్యర్థులు మరింత కష్టపడి చదివి, పట్టుదలతో సాధన చేసి తెలంగాణ రాష్ట్ర పోలీసు విభాగంలో ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు మాక్ పరీక్షలు ఎంతో ఉపయోగక రమని, తమ సామర్థ్యాన్ని గుర్తించి లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమ ణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, యువశక్తి నిర్వాహకుడు, అంతర్జా తీయ పర్వతారోహకుడు లెంకల మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. యువతలో పోటీ పరీక్షలపై అవగాహన పెంచడం, ప్రతిభను గుర్తించడం, పోలీసు ఉద్యోగాల సాధనకు ప్రోత్సాహం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. .

నేరాలు-దారుణాలు



లంచం అడిగితే వెంటనే ఫిర్యాదు చేయండి..

1064కు కాల్ చేయండిఅవినీతి నిరోధక వారోత్సవాల్లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పిలుపు

కలెక్టరేట్‌లో అధికారులకు అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాల బెడదను అరికట్టేందుకు ప్రజలు 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు కోరారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన అవినీతి నిరోధక వారోత్సవాల కార్యక్రమంలో జిల్లా అధికారులు, తహసిల్దారులు, సిబ్బందితో అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు సేవలందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అవినీతి, అక్రమాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యాలయాల్లో పనులు చేయడానికి ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఆలస్యం చేయకుండా 1064కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ప్రజలకు స్పష్టం చేశారు. ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు అని, ఆ హక్కు కోసం లంచం చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఏ పనికీ ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్, ఫుట్ బాల్ తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎహెచ్‌పిహెచ్ జగిత్యాల విద్యార్థులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అకాడెమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ జగిత్యాల్ విద్యార్థులు ఇటీవలు కరీంనగర్ జిల్లాలో జరిగిన ఎస్‌జిఎఫ్ ఉమ్మడి జిల్లా స్థాయీ అండర్ 14 బాస్కెట్‌బాల్, ఫుట్ బాల్ మరియు తైక్వాండో పోటీలలో ప్రతిభ కనబరిచినా జశ్వంత్, భవిష్య శ్రీ, కనిష్క, సిహెచ్ అయాన్, మహాన్య మరియు సమర్థ్ లు ప్రతిభ కనబరిచి త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయీ పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులను అకాడెమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ జగిత్యాల డైరెక్టర్ జీవన్ రెడ్డి నవీన్ రెడ్డి అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలలో జగిత్యాల పేరు నిలపాలని ఆశీర్వదించారు. పి ఇ టి లు తరుణ్ ,భాస్కర్ లను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.



కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్

100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో, పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలనే గొప్ప ఆశయంతో గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు.కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే సంజయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రులు, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు ద్వారా వైద్య రంగాన్ని బలోపేతం చేయడానికి గత ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి ప్రస్తుత పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, పూర్తిస్థాయి వైద్య సదుపాయాలు కల్పించాల్సిన 100 పడకల ఆసుపత్రి నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలోనే సేవలు అందిస్తున్న పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఆసుపత్రిలో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ ఉన్నప్పటికీ, దాదాపు మూడు సంవత్సరాలుగా తాళం వేసి ఉండటం, తాళం చెవి అందుబాటులో లేకపోవడంతో తాళం పగలగొట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంతటి ముఖ్యమైన వైద్య సదుపాయం నిరుపయోగంగా ఉండటం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, వైద్య సేవలపై తగిన శ్రద్ధ చూపడం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజలకు అత్యవసరమైన వైద్య సదుపాయాలు



అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కోరుట్ల ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అవసరమైన నిధులు మంజూరు చేసి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా, కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య సేవలు, అవసరమైన ఆపరేషన్లు, వైద్య పరీక్షలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేసి, ప్రజల ఆరోగ్య సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు..

విద్యార్థులకు సిపిఆర్ ప్రాణరక్షక శిక్షణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని పి ఆర్ బి ఎం జూనియర్ కళాశాలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సిపిఆర్ ప్రాణరక్షక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డా. వేముల రవికిరణ్, డా.గీతా ఇంద్రనీల్ విద్యార్థులకు సిపిఆర్ ప్రాముఖ్యతను వివరిస్తూ, గుండె ఆగిపోయినప్పుడు లేదా వ్యక్తి సాధారణంగా శ్వాస తీసుకోలేని అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో సిపిఆర్ అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని వివరించారు. ఛాతీపై ఒత్తిడులు ఇవ్వడం, అత్యవసర వైద్య సహాయం కోరడం, ఏ ఈ డి పరికరాన్ని ఉపయోగించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డా. పి . మనోజ్, కోశాధికారి ముక్క ఇంద్రనీల్, ఐఎంఏ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డా. స్వీటీ అనూప్ రావు, డా. వేముల ప్రభాకర్, డా. రాజేష్ రెగొండ, డా. రమేష్, డా. గండ్ర అన్వేష్, డా. ఓడ్నాల నరేష్, డా. అడెపు అనురాగ్ తదితర వైద్యులు పాల్గొన్నారు.

కోరుట్ల శిశు మందిరం విద్యార్థుల సమస్యను సత్వరం పరిష్కరించిన ఎమ్మెల్యే

కోరుట్ల అర్బన్ , ప్రభాతవార్త :



కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం సాయంత్రం శిశు మందిర్ దగ్గరలో గల మాజీ కౌన్సిలర్ అన్వర్ ఫంక్షన్ కి వెళ్లి తిరుగు ప్రయాణంలో అప్పుడే బయటకు వచ్చిన శిశు మందిర్ 10వ తరగతి విద్యార్థులను పలకరించి విద్యా ఆరోగ్యం తో పాటు భవిష్యత్తులో కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని విద్యార్థులకు తెలిపారు. . విద్యార్థులను ఉద్దేశించి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడగగా విద్యార్థులు రాత్రివేళ ఇంటికి వెళ్లేటప్పుడు దారి పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో చెట్లు పెరగడం వల్ల విసవురుగులు తిరుగుతున్నాయని దానివలన కొద్దిగా ఇబ్బంది ఉందని తెలియజేయడంతో వెంటనే బుధవారం ఉదయం ఆ ఖాళీ ప్రదేశాన్ని శుభ్రం చేయించడం జరిగింది. విద్యార్థుల కోరిక మేరకు వెంటనే స్పందించి సమస్యలు తీర్చినందుకు విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం శిశుమందిర్ పక్షానఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వసీం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈవేస్ట్ మేనేజ్మెంట్ వ్యర్థాల విభజన అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని పీఎంశ్రీ జిల్లా పరిషద్ గర్ల్స్ హై స్కూల్స్ లో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఎకో క్లబ్, యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వేస్ట్, ఈవేస్ట్ లను వేరుచేసే విధానంపై శిక్షణ ఇచ్చారు. చెత్తను సద్వినియోగం చేసుకోవడానికి ఏర్పాటు చేసిన పచ్చని, నీలం, పసుపు, నలుపు రంగు డబ్బాలలో వ్యర్థాలను వేసి సరియైన పద్ధతిలో డంప్ చేసే విధానాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమాన్ని ఎకో క్లబ్ కోఆర్డినేటర్ సి.హెచ్. లక్ష్మీనారాయణ, సైన్స్ ఉపాధ్యాయులు సమన్వయం చేశారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు మాపుతున్న చొరవను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గడి పాఠశాలలో డైట్ విద్యార్థుల బోధనా తీరును పరిశీలించిన అధ్యాపకులు

కోరుట్ల, ప్రభాతవార్త : గడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 40 రోజులుగా ఉపాధ్యాయ శిక్షణలో భాగంగా బోధన చేస్తున్న డైట్ విద్యార్థుల బోధనా తీరును కరీంనగర్ డైట్ సీనియర్ అధ్యాపకులు హబీబ్ బుధవారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులతో కొంత సమయం గడిపి, వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. శిక్షణార్థులకు బోధనా పద్ధతులు, చిన్నారుల మానసిక స్థితిని అర్థం చేసుకుంటూ నాణ్యమైన విద్య అందించడంపై సూచనలు చేశారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపు, పరిశుభ్రత, పచ్చదనం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రశ్మిధర్ తేజ ఉపాధ్యాయ శిక్షణ కళాశాల చైర్మన్ వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యాయులు అబ్దుల్ రహూఫ్, పూర్ణ చందర్, ధన లక్ష్మి, సరస్వతి, శ్రీనివాస్, రాజ్ కుమార్, ఇన్స్ట్రక్టర్ ప్రసన్న,అధ్యాపకులు నరేష్, అజీజ్, శ్రీనివాస్, నటరాజ్, హాజీయ, తుమ్మనపల్లి రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కోరుట్ల వార్త

కరువు మండలాల జాబితాలో ఉమ్మడి మండలాలను చేర్చాలి

మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో మేడిపల్లి, భీమారం మండలాలకు చోటు కల్పించకపోవడాన్ని నిరసిస్తూ,రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మేడిపల్లి, భీమారం మండలాల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మహా ధర్నా నిర్వహించారు. బీజేపీ ఉమ్మడి మండలాల అధ్యక్షులు చిట్యాల సురేష్, నాగం శివకుమార్ లు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, కరువు మండలాల జాబితాలో ఈ రెండు మండలాలను చేర్చి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల బీజేపీ సీనియర్ నాయకులు రైతులు, రైతు నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామిని కోరిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గంలోని అయిలాపూర్ లో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం రానున్న గోదావరి పుష్కరాల కోసం మరిన్ని నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ మంత్రి జి వివేక్ వెంకటస్వామి ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వా డి కృష్ణారావు కోరారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో మంత్రిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. దీనితో పాటు నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలనీ కోరగా మంత్రి స్పందించి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి పాఠశాల విద్యా శాఖ సంచాలకులు నవీన్ నీకొలస్ ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలిపారు.

హెడ్ బాయ్స్, గర్ల్స్ పై ఎన్నికలు

కోరుట్ల, ప్రభాతవార్త :





కోరుట్ల పట్టణంలో పి.ఎం.శ్రీ. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోరుట్ల లో హెడ్బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికలను విద్యార్థులే స్వయంగా నిర్వహించి ఎన్నికల లెక్కింపుల తరువాత హెడ్ గర్ల్ గా అత్యధికంగా ఓట్లు 346 సాధించిన హెచ్ స్వాతి ని, హెడ్బాయిగా లీ మనీ చరణ్ 204 ఓట్లు పొందినందున ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల నిర్వహణను విద్యార్థులు పరిశీలించి జరుగు విధానాన్ని ఓటు వేయు పద్ధతిని తెలుసుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ ఉదయం 11 నుండి సాయంత్రము 4 గంటల వరకు జరిగింది. విద్యార్థులకు ప్రజాస్వామ్యంలో ఎన్నికలపై అవగాహన కల్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ బాధ్యతను సోషల్ స్టడీస్ ఉపాధ్యాయిని రాధిక తో పాటు పాఠశాలలోని ఉపాధ్యాయుల సహకారంతో విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

విధుల్లో నిజాయితీ, పారదర్శకతే కీలకం

జీడీకే-11 ఇంక్లైన్‌లో విజిలెన్స్ అవగాహన కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి సంస్థలో విధుల నిర్వహణలో నిజాయితీ, పారదర్శకత, నిబద్ధతకు ప్రాధాన్యమివ్వాలని అధికారులు, ఉద్యోగులకు సూచించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా రామగుండం ఏరియా-1 పరిధిలోని జీడీకే-11 ఇంక్లైన్ గనిలో సోమవారం షిఫ్ట్ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు అక్టోబర్ 26 నుంచి నవంబర్ 1 వరకు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉద్యోగులు, అధికారులు, పర్యవేక్షకులు విధుల్లో పారదర్శకంగా వ్యవహరిస్తూ సంస్థ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు.ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు అవినీతికి సంబంధించిన సమస్యలు లేదా ఫిర్యాదులు ఉంటే మాన్‌వే వద్ద ఏర్పాటు చేసిన విజిలెన్స్ ఫిర్యాదుల పెట్టెలో లిఖితపూర్వకంగా అందజేయాలని తెలిపారు. ఫిర్యాదులను



పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో గని ఏజెంట్ చిలక శ్రీనివాస్, గ్రూప్ ఇంజనీర్ నారాయణమూర్తి, గని మేనేజర్ మాథ్యూస్ జాన్సన్, పిట్ సెక్రటరీ నాయిని శంకర్, పిట్ ఇంజనీర్ దాసరి శ్రీనివాస్, సంక్షేమ అధికారి రవీందర్‌తో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

ప్రజల రక్షణలో పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి.. డీసీపీ భూక్య రామ్‌రెడ్డి..

పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ సుల్తానాబాద్‌లో సైకిల్ ర్యాలీ

సుల్తానాబాద్,ప్రభాతవార్త: ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తూ, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్‌రెడ్డి అన్నారు.సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రజలకు రక్షణ కల్పించడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సుల్తానాబాద్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌరస్తా వద్ద డీసీపీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా డీసీపీ భూక్య రామ్‌రెడ్డి మాట్లాడుతూ.. పోలీసులు తమ వ్యక్తిగత జీవితాలను సైతం పక్కనపెట్టి ప్రజల భద్రత కోసం అహర్నిశలు విధులు నిర్వహిస్తుంటారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం నిరంతరం అప్రమత్తంగా ఉంటారని చెప్పారు. విధి నిర్వహణలో భాగంగా అనేక సవాళ్లను ఎదుర్కొంటూ, కొన్ని సందర్భాల్లో తమ ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్న పోలీసుల సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజలకు సేవలందించే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. వారి సేవలు, ధైర్యసాహసాలు, అంకితభావం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అమరుల కుటుంబాలు ఎదుర్కొనే కష్టాలను గుర్తించి, వారికి అండగా నిలవడం పోలీసు శాఖ బాధ్యత అని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ర్యాలీపోలీసు అమరవీరుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడంతోపాటు, పోలీసుల సేవలు, బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు సైకిల్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. పోలీసు శాఖకు,



ప్రజలకు మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.తెలంగాణ చౌరస్తా నుంచి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ తహసీల్దార్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, శివాలయం, పాత జెండా, పోలీస్‌స్టేషన్ మీదుగా రాజీవ్ రహదారికి చేరుకుంది. అక్కడి నుంచి పూసాల ఎక్స్ రోడ్డు మీదుగా వివేకానంద పాఠశాల వరకు కొనసాగింది. అనంతరం తిరిగి తెలంగాణ చౌరస్తాకు చేరుకుంది. ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, ఇతర ప్రతినిధులు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలకు సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో సీఐ పొన్నమనేని రంజిత్‌రావు, ఎస్సైలు చంద్రకుమార్, మధుకర్, గట్ల సుధాకర్‌తోపాటు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, మండల పాత్రికేయులు, క్రీడాకారులు, విద్యార్థులు, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానికులు ర్యాలీలో పాల్గొని పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి....

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు బుధవారం మండల కేంద్రంలో రూ. 3.80 కోట్లతో సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన వన్ మెగావాట్ సోలార్ కేంద్రాన్ని, సెర్ప్ ఆధ్వర్యంలో రూ. 2.84 కోట్లతో ఒక మెగా వాట్ సోలార్ కేంద్రాన్ని శంకుస్థాపన చేయడంతో పాటు మండల కేంద్రంతో పాటు మడిపల్లి, మడిపల్లి కాలనీ, అంకంపల్లి, ఆశన్నపల్లి, పెగడపల్లి, గ్రామాల్లో బుధవారం రోజున వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుప్రారంభించారు. మండలం లోని మడిపల్లి గ్రామం నుండి భీమారపుపల్లె వరకు రూ. 1.75 కోట్లతో నూతనంగా నిర్మాణం చేపట్టిన బిటి రోడ్డును ప్రారంభించి అనంతరం అదే గ్రామంలో రూ. 33 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాల భవనం, రూ. 5 లక్షలతో సీసీ రోడ్డును ప్రభుత్వ విప్ విజయరమణ రావు ప్రారంభించారు.అనంతరం ఆయనమాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మన నియోజకవర్గంలోని కాల్వ శ్రీరాంపూర్ మండలంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అని సొసైటీకి ఈ కేంద్రం ద్వారా ఆదాయం కూడా వస్తుంది అన్నారు. సీఎం గారి స్వంత నియోజకవర్గం కొండారెడ్డిపల్లెలో ప్రతి ఇంటికి ఏర్పాటు చేయడం వలన ఒక్కొక్క ఇంటికి పదివేల నుంచి 25వేల వరకు ఆదాయం వచ్చింది అన్నారు. ప్రతి ఇంటిపై సోలార్ కేంద్రం ఏర్పాటు చేసుకోవడం వలన విద్యుత్ ఎంతో ఆదా అవుతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సంఘాల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి గారు మహిళలకు బస్సులు, పెట్రోల్ బంకులు అందించడం జరిగింది అన్నారు. ప్రస్తుతం మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్ కూడా 597 సర్వేనెంబర్లో ప్రభుత్వ భూమిలో నాలుగు ఎకరాల స్థలంలో ఇవ్వడం జరిగిందని నిర్మాణము కూడా త్వరగా పూర్తి చేసుకొని ప్రారంభించుకోవడం జరుగుతుంది అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉండగా మహిళా సంఘాలను విస్మరించిందని 2018 నుంచి 2023 వరకు అధికారులు ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం 3100 కోట్ల రూపాయల మహిళల వడ్డీని ఎగ్గొట్టింది అని అన్నారు. మహిళలకు 2004 ఫిబ్రవరి నుంచి 2026 మార్చి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీరో వడ్డీతో రుణాలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళ గ్రూపులో సహజ మరణం పొందితే 30,000 ప్రమాదం జరుగుతే 70,000 వచ్చేదని 10 ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని విస్మరించి మహిళలకు అన్యాయం చేసింది అన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఎల్ ని ఓ ప్రభావము ఉన్న కారణంగా రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. ఎండలు అధికంగా ఉన్న కారణంగా నీటి ఒడ్డడి ఎక్కువగా ఉంటుందని రైతులు మొక్కజొన్న వేసుకుంటే క్వింటాలకు 2400 చొప్పున అమ్మి ఇచ్చే బాధ్యత తనదని విజయరమణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, సింగిల్ విండో చైర్మన్, చదువు రామచంద్రారెడ్డి స్థానిక సర్పంచ్ బంగారం రమేష్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్, రామిడి తిరుపతిరెడ్డి సహకార సొసైటీ జిల్లా అధికారి, డి ఆర్ డి ఓ, అసిస్టెంట్ డిఆర్ఓ, డిపిఎంలు, జిల్లా సమైక్య అధ్యక్షురాలు, మండల సమైక్య అధ్యక్షురాలు, సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్లు, మహిళా సంఘాలు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.





కరువు మండలంగా ప్రకటించాలని బిజెపి నాయకుల రాస్తారోకో

మల్యాల, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలం లేకపోవడం విచారకరమని, మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మల్యాల క్రాస్ రోడ్డు వద్ద బుధవారం మండల బిజెపి శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు, ఈ సందర్భంగా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు మాట్లాడుతూ, చొప్పదండి నియోజకవర్గం లో సాధారణ వర్షపాతం 35 కంటే తక్కువ నమోదు అయిందని, ఇదే నియోజకవర్గంలో ఉన్న మల్యాల మండలాన్ని ప్రభుత్వం కరువు మండలం గా గుర్తించకపోవడం బాధాకరమన్నారు, ఇప్పటికైనా మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి ఎన్డీఆర్ఎఫ్ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిధులతో కరువు సహాయక చర్యలు చేపట్టి, రైతులు తీసుకున్న రుణాలను రీ షెడ్యూల్ కు బదులు పూర్తిగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు, కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాజశేఖర్, బీజేవైఎం అధ్యక్షులు పొన్నగంటి గౌతం, అధ్యక్షులు సుంకపాక టైటాస్, నాయకులు గుండేటి గంగారాం, బండారి రాజు, జనగాం రాములు, నీలం రవి, సురేష్ ,పరశురాం, సాయి, చిన్న మల్లేశం పాల్గొన్నారు,



ముగిసిన పీఎం శ్రీ జిల్లా స్థాయి క్రీడా పోటీలు

విజేతలకు బహుమతుల ప్రదానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త: పీఎం శ్రీ పాఠశాలల పెద్దపల్లి జిల్లా స్థాయి క్రీడా పోటీలు బుధవారంతో ముగిశాయి. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో రెండో రోజు బాలురకు కబడ్డీ, వాలీబాల్ తదితర పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఈ సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమరిశెట్టి తిరుపతి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ బహుమతులు అందజేసి అభినందించారు.విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు డాక్టర్ వేల్పుల సురేందర్, కార్యదర్శి దాసరి రమేష్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ శోభారాణి, పీఈటీ రాష్ట్ర బాధ్యులు కొమురోజు శ్రీనివాస్, డాక్టర్ రవి, సుల్తానాబాద్ జోనల్ కార్యదర్శి ప్రణయ్, జావేద్ కుమార్, కిషోర్, విష్ణు, సంధ్య, శ్రీవాణి, సదయ్య, వెంకటేష్, దొడ్ల దేవేందర్‌తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ళు సోకినప్పుడు సరైన మందులు వాడాలి

శాస్త్రవేత్తల క్షేత్ర పర్యటన

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పెద్దపల్లి టిఆర్‌వికె శాస్త్రవేత్త సంపత్, మండల వ్యవసాయ అధికారిణి టి. ప్రత్యూష క్షేత్ర స్థాయిలో పత్తి పంటలను సందర్శించడం జరిగింది.ఈ సందర్శనలో భాగంగా శాస్త్రవేత్త డా., సంపత్ మాట్లాడు తూ పంటలకు తెగుళ్ళు సోకినప్పుడు వెంటనే సకాలంలో సరైన పురుగు మందులు వాడడం వల్ల ఉధృతి అనేది తొందరగా అదుపులోకి వచ్చి రైతుకు ఆర్థికంగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా కాపాడుకోవచ్చని అని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ టి. రాకేష్, రైతులు పాల్గొన్నారు.



ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నీటి సంరక్షణకు అవసరమైన ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, కమిషనర్ దివ్య నటరాజన్ అధికారులకు సూచించారు. బుధవారం ఉదయం 10:30 గంటలకు ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు.ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, గ్రామాల్లో కమ్యూనిటీ సోక్‌పిట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మురుగునీటి కాలువల చివరి ప్రాంతాల్లో సోక్‌పిట్లు నిర్మించాలని, వ్యవసాయ భూముల్లో ఫామ్ పాండ్లు ఏర్పాటు చేయడంతో పాటు బోరుబావుల రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టి భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం ఎంపీడీవో చిప్ప గణేష్, డీఎల్‌పీఓ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీఓ రామకృష్ణ రాజు, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ శాఖల



ఏఈలు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిషనర్ సూచనలను గ్రామస్థాయిలో ఎలా అమలు చేయాలి, చేపట్టాల్సిన పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చి. గణేష్, డీఎల్‌పీఓ రాజేంద్ర ప్రసాద్, ఎంపీఓ రామకృష్ణ రాజు, సంబంధిత శాఖల ఏఈలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పీఆర్సీ వెంటనే ప్రకటించాలి.. లేదంటే మరో ఉద్యమం తప్పదు

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్, ప్రధాన కార్యదర్శి భూమేశ్వర్

ఇబ్రహీంపట్నం ప్రభాతవార్త:

పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయకపోతే మరో ఉద్యమం తప్పదని టీఎస్ యూటీఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తిరుకోవేల శ్యామ్‌సుందర్, ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ పాఠశాలల్లో టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్సీ కాలపరిమితి ముగిసినందున కమిషన్ నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు



చేపట్టి పాఠశాల విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఆదర్శ పాఠశాలలకు సంబంధించి 317 జీవోను అమలు చేయడంతో పాటు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ఉపాధ్యాయులకు, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు కనీస వేతన స్కేల్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గాదె శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు దస్తరి శివకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఇమాన్యుల్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు చర్యలు

స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

ఎలక్ట్రానిక్ పరికరాల వల్ల వెలువడే కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఈవ్యర్థాల సేకరణ,భాద్యతయుతంగా పారవేయడం కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమం తెలంగాణ పాఠశాల విద్యా శాఖ,ఏకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ సంయుక్తంగా నిర్వహించగా..ఈ వ్యర్థాల సేకరణపై మొదటగా విద్యార్థులకు అవగాహన కల్పించి,విద్యార్థుల ఇండ్లల్లో పాడైన, చెడిపోయిన ఎలక్ట్రానిక్ వరికరాలు, బ్యాటరీలు, వెుబైల్ ఫోన్, చార్జర్లు,కంప్యూటర్ పరికరాలు,కేబుల్స్,టీవీ రిమోట్ లను తెప్పించి పాఠశాలలో ఏర్పాటు చేసిన నల్లటి రంగు బిన్ లో సేకరించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు గడ్డం



శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..పాడైన బ్యాటరీలలో ఉండే సీసం, పాదరసంలు భూమిలోకి చేరి నీటిని,పంటలను కలుషితం చేస్తాయని,వాటిని కాల్చినా వాయు కాలుష్యం ఏర్పడి పిల్లలకు శ్వాసకోస,చర్మ వ్యాధులు వస్తాయి కావున విద్యార్థులు పాడైనా ఎలక్ట్రానిక్ పరికరాలను ఇతర వ్యర్థాలతో కలపకుండా వేరు చేసి పాఠశాలలోని నల్లటి బిన్ లో వేయాలని అన్నారు. తిరిగి వాటిని అదీకృత రీ సైక్లింగ్ సెంటర్ కు అప్పగిస్తామని,ఇందుకు ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కో ఆర్డినేటర్ జగదీశ్వర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో భారీగా పేలుడు పదార్థాల పట్టివేత

. అక్రమ బ్లాస్టింగ్‌పై పోలీసుల కొరడా

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులో అక్రమంగా నిర్వహిస్తున్న బ్లాస్టింగ్ స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడుల్లో భారీగా పేలుడు పదార్థాలను పట్టుకోవడంతో పాటు ఒకరిని అరెస్ట్ చేసినట్లు టౌన్ సిఐ టి. కరుణాకర్ వెల్లడించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కొత్తపల్లి గ్రామ శివారులోని ఖిహనుమాన్ క్రషర్‌ఖి వద్ద నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా బ్లాస్టింగ్ నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారం పోలీసులకు అందింది. ఈ మేరకు ఎస్ఐ వి. శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి ఆ ప్రాంతంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.ఈ దాడుల్లో రిజిస్ట్రేషన్ నంబర్ లేని ఒక కంప్రెసర్ ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అందులో అక్రమంగా తరలిస్తున్న 99 జిలెటిన్ స్టిక్స్‌తో పాటు, పేలుడుకు ఉపయోగించే వైర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి



హుజురాబాద్‌లోని రంగనాయకుల గుట్ట ప్రాంతానికి చెందిన సంపంగి రవి (42) (తండ్రి: మల్లయ్య) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో హనుమాన్ క్రషర్ యజమాని గన్నారపు లక్ష్మీనారాయణ తనకు ఈ పేలుడు పదార్థాలను సరఫరా చేసినట్లు నిందితుడు రవి అంగీకరించాడు .నిబంధనలకు విరుద్ధంగా ప్రాణాపాయం కలిగించేలా అక్రమ బ్లాస్టింగ్‌కు పాల్పడుతున్న వారిపై హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని, బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

భీమన్న ఆలయ హుండీ ఆదాయం 1.38 కోట్లు.

.వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి 40 రోజుల హుండీ ఆదాయం 1,38,24,600 నగదు,66.2 గ్రాముల బంగారం, 5.55 కిలోల వెండి సమకూరినట్లు ఈవో రమాదేవి తెలిపారు. దేవాదాయ శాఖ పరిశీలకులు రాజమోళి, డీఈవో నవీన్ కుమార్ పర్యవేక్షణలో లెక్కింపు నిర్వహించారు. ఆలయ సిబ్బంది, పోలీసులు, శివరామకృష్ణ భజన మండలి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు

గీత కార్మికుల పెన్షన్ల విచారణ

చందుర్తి,అక్టోబర్28: ప్రభాతవార్త

కల్లు గీత కార్మికుల పింఛన్ దరఖాస్తుదారుల అర్హత వివరాలను బుధవారం ఎక్సైజ్ సీఐ ప్రభాకర్ రెడ్డి విచారించారు.ఈ సందర్భంగా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో కల్లు గీత కార్మికుల వివరాలను అర్హుల జాబితాను సిబ్బందితో కలిసి పరిశీలించి,సంబంధిత పత్రాలు,అర్హుల వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమ్య,సిబ్బంది గీతా కార్మికులు ఉన్నారు.

మెట్‌పల్లి వార్త

ఈ వ్యర్థాలపై అవగాహన



మల్లాపూర్ ప్రభాతవార్త

:పాఠశాల విద్యాశాఖ, ఎకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ ఆదేశాల మేరకు మల్లాపూర్ పాఠశాలలో ఈ రోజు నిర్వహించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ పై అవగాహన బుధవారం రోజున కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే మల్లాపూర్ గ్రామ ప్రజలకు ఈ వ్యర్థాలపై అవగాహన కల్పించటానికి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ర్యాలీని నిర్వహించి బస్టాండ్ లో ఊరి ప్రజల సమక్షంలో విద్యార్థులచే మానవ హారాన్ని ప్రదర్శించారు మరియు విద్యార్థులచే ఈ వ్యర్థాల సేకరణ నిర్వహణ సరిగా చేయకుంటే దానివల్ల వచ్చే ప్రమాదకర పరిస్థితులను విద్యార్థులు అత్యద్భుతంగా నాటిక రూపంలో గ్రామ ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి విద్యార్థులు గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను కాల్చడం బయట పారవేయడం వల్ల వచ్చే సమస్యలను వివరించారు. విద్యార్థులు సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పాఠశాలలో నిల్వ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు భాస్కర్, సురేష్, నరసయ్య, సౌజన్య, రమేష్, సాజిద్ , విష్ణు, దివ్య, ప్రవీణ్, విక్రమ్ గ్రామస్తులు వెంకటేశ్వర్లు ఖాజా తదితరులు పాల్గొన్నారు.

నూతన పాఠశాల భవనాన్ని పరిశీలించిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త

:మెట్‌పల్లి పట్టణంలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు దీవకొండ దామోదర్ రావు ఎంపీ ల్యాండ్స్ నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల వివరాలను తెలుసుకున్నారు. పాఠశాల భవనాన్ని త్వరలోనే ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడంలో భాగంగా నూతన భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలి

చందుర్తి అక్టోబరు 28 ప్రభాతవార్త



విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ముందుకు సాగాలని కిష్టంపేట సర్పంచ్ దేవరాజు అన్నారు. చందుర్తి మండలం కిష్టంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్, ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన షూలను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్నినో ప్రభావం పై రైతులకు అవగాహన సదస్సు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ఎల్నినో ప్రభావంపై ముస్తాబాద్ మండల రైతు వేదికలో మండల స్పెషల్ ఆఫీసర్ నిర్మల ఆధ్వర్యములో బుధవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎల్నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని, ఈపరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు అధికనీటి అవసరం వున్నపంటల సాగుపై పునరాలోచన చేయాలని సూచించారు. నీటి వనరులు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులకు అనుగుణంగా సాగు విరామం పాటించే అంశాన్ని పరిశీలించాలని తద్వారా పెట్టుబడులు పెట్టి నష్టపోయే ప్రమాదాన్ని తగ్గించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అందుబాటులో ఉన్ననీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు పప్పు ధాన్యాలు, నూనె గింజలు, స్వల్పకాలిక పంటలు వేయాలని సూచించారు. వర్షపాతము, భూగర్భ జలాలు, ప్రాజెక్టులు మరియు చెరువుల్లో, నీటి నిల్వలను పరిగణనలోకి తీసుకొని పంటల ఎంపిక చేసుకొని



రైతులు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదని సూచించారు. ఈ కార్యక్రమములో ముస్తాబాద్ మండల స్పెషల్ ఆఫీసర్ నిర్మల, తహసిల్దార్ అబ్దుల్ ఫారూఖ్, మండల వ్యవసాయ అధికారి అనుష, ఎంపీవో అబ్దుల్ వాజిద్, ఇరిగేషన్, మిషన్ భగీరథ ఏఈ లు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు

పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బి.గితే కొనియాడారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో '2కే రన్' నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు సాగిన ఈ పరుగులో విద్యార్థులు, యువత, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధుల్లో ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలగాలని పిలుపునిచ్చారు. అమరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, పోలీసుల సేవలు, విధి నిర్వహణలో వారు



ఎదుర్కొనే సవాళ్లపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో తమవంతు బాధ్యత పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సీఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, ఆర్ఐ మధుకర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న మండలాలనూ కరువు జాబితాలో చేర్చాలి

సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా అర్హత కలిగిన అన్ని మండలాలనూ కరువు జాబితాలో చేర్చాలని భాజపా జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. జిల్లాలో కేవలం రెండు మండలాలనే గుర్తించడం సరికాదని పేర్కొంటూ బుధవారం కలెక్టర్ గరిమ అగ్రవాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షపాత లెక్కలతో పాటు నేలలో తేమ, భూగర్భ జలాలు, పంట నష్టాన్ని ప్రామాణికంగా తీసుకుని అన్ని మండలాల్లో శాస్త్రీయ సర్వే చేపట్టాలని కోరారు. జాబితాలో లేని మండలాల్లో తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి ప్రభుత్వానికి సవరించిన నివేదిక పంపాలన్నారు. బాధిత రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, రుణాల పునర్వ్యవస్థీకరణ వంటి సహాయక చర్యలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాజపా నాయకులు లింగంపల్లి శంకర్, పొన్నాల తిరుపతిరెడ్డి, ఆసాని రామలింగారెడ్డి, దుమాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జానపద రంగానికి ప్రభుత్వ ప్రోత్సాహం అందించాలి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

సినిమా రంగానికి దీటుగా పాటలు రూపొందిస్తున్న జానపద కళాకారులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందించాలని తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ప్రతినిధులు కోరారు. బుధవారం హైదరాబాద్‌లో కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలను వారి నివాసంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రోగ్రాం కన్వీనర్ ఎండీ సత్తార్ ఆధ్వర్యంలో నాయకులు కలిశారు. నవంబరు 3న సిరిసిల్ల జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న 'తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ' ఆవిర్భావ వేడుకల ఆహ్వాన పత్రికను వారికి అందజేశారు. పెరుగుతున్న పెట్టుబడుల వల్ల జానపద కళాకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి వివేక్, విప్ ఐలయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే తొలిసారిగా సిరిసిల్లలో ఈ వేడుకలు నిర్వహించడం జిల్లాకు గర్వకారణమని, కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ జానపద కళాకారులు, సాంకేతిక నిపుణులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. మంత్రులను కలిసిన వారిలో తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షుడు పత్తిపాటి రమణకర్, కోశాధికారి ఎర్రం గజ్వేల్ వేణు, ప్రచార కార్యదర్శి ఆకునూరి దేవయ్య, మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు తదితరులు ఉన్నారు.

డ్రగ్స్ వాడకంతో నష్టాలపై సమన్వయంతో అవగాహన కల్పించాలి

సిరిసిల్ల బ్యూరో , అక్టోబర్ 28, ప్రభాతవార్త



డ్రగ్స్ వాడకంతో కలిగే అనర్థాలు, ఇబ్బందులపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై చేయాల్సిన విస్తృత ప్రచారం, డీ అడిక్షన్ కేంద్రంలో వైద్య సేవలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.!!ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్!! సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని!! సూచించారు.. ఫుడ్ ఇన్స్పెక్టర్ షాప్ లలో తనిఖీ చేయాలని సూచించారు.

ముస్తాబాద్ ను కరువు మండలముగా ప్రకటించాలని డిమాండ్

ముస్తాబాద్ ప్రభాత వార్త:

కరువు మండలాల జాబితాలో ముస్తాబాద్ మండలాన్ని కరువు జాబితా పరిగణనలోకి తీసుకోకపోవడంపై నామ పూర్ గ్రామశాఖ అధ్యక్షులు తాడేపూ అనిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు మండలాల జాబితాలో ముస్తాబాద్ మండలాన్ని చేర్చకపోవడముపై మండల రైతులను అవమానించడమేనని అన్నారు. ఎల్నినో ప్రభావం వలన రైతులు ఇప్పటికే చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఎగువ మనేరు, మల్లన్న సాగర్ నుండి నీళ్లు వచ్చే పరిస్థితి లేనందున మండలాన్ని కరువు మండలముగా ప్రకటించక పోవడముపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారనీ అన్నారు.

సిరిసిల్ల వార్త



జాతీయ త్రోబాల్ పోటీలకు గాలిపల్లి విద్యార్థి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మల్లుగారి నిఖిల్ రెడ్డి జాతీయస్థాయి సబ్‌జూనియర్ త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మేకల పావని బుధవారం పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన నిఖిల్ రెడ్డి, బెల్లంపల్లిలో నిర్వహించిన కోచింగ్ క్యాంపులోనూ సత్తా చాటాడు. ఈ నెల 30 నుంచి నవంబర్ 1 వరకు పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతాలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సాన బాబు తెలిపారు. నిఖిల్ రెడ్డిని సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి, జిల్లా త్రోబాల్ అసోసియేషన్ ప్రతినిధులు, గ్రామపాలకవర్గ సభ్యులు, క్రీడాకారులు, గ్రామస్తులు అభినందించారు. చీ

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు శ్రీ కృష్ణవేణి స్కూల్ విద్యార్థుల ఎంపిక



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

ఈ నెల 28 నుండి 30 వరకు ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో నిర్వహించనున్న 73వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ పోటీలకు శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థినులు ఎంపికైనట్లు కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, సెక్రెటరీ తిరుపతి తెలిపారు. స్కూల్‌కు చెందిన ఎన్. రిష్మిక, టి. శాశ్విత, బి. ఆశిత రెడ్డి తమ ప్రతిభతో ఈ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వారు పేర్కొన్నారు. విద్యార్థినులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ పల్లె రాజురెడ్డి, వైస్ ప్రిన్సిపల్ పల్లె ఉమా, అకాడమిక్ ఇంచార్జ్ షాహిద్ హర్షం వ్యక్తం చేశారు. క్రీడల్లో రాణిస్తూ స్కూలుకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు బాబు, నవీన్‌లను వారు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థినులు విజయం సాధించి మరిన్ని పతకాలు సాధించాలని ఈ సందర్భంగా ఆకాంక్షి ంచారు.

తంగళ్లపల్లి సెక్షన్ ఆఫీస్,సబ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ..

తంగళ్లపల్లి,ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండలంలోని సెక్షన్ ఆఫీస్,33/11 కెవి సబ్ స్టేషన్ ను రాజన్న సిరిసిల్ల ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా సెక్షన్ ఆఫీస్ ను సందర్శించి ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. విధుల పట్ల నిరక్ష ్యం వహించవద్దని, ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందించాలని సూచించారు. అనంతరం తంగళ్లపల్లిలోని 33/11 కెవి సబ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. సబ్ స్టేషన్ లోని బ్రేకర్ల పనితీరు,ఫీడర్ల లోడ్ ను పరిశీలించారు. సబ్ స్టేషన్ లో ఎటువంటి లూస్ కాంటాక్టులు లేకుండా మరమ్మతులు చేపట్టాలని, నిర్వహణ పనుల్లో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు.

గురుకుల పాఠశాలలో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పోక్సో చట్టం -2012పై న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి సరిత మట్టా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు చట్టంపై అవగాహన కల్పించారు. అనంతరం పోక్సో చట్టానికి సంబంధించిన ప్రత్యేక అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సరిత మట్టా మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలను లైంగిక దాడులు, వేధింపులు దోపిడీ నుంచి రక్షించేందుకు పోక్సో చట్టం రూపొందించబడిందని తెలిపారు. బాలల హక్కులను పరిరక్షించడం, వారిపై జరిగే నేరాలను అరికట్టడం, బాధితులకు చట్టపరమైన రక్షణ కల్పించడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థినులు తమ వ్యక్తిగత భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే భయపడకుండా తల్లిదండ్రులు,



ఉపాధ్యాయులు లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని సూచించారు. బాలల పరిరక్షణలో సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని నిర్మించడానికే ఇటువంటి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె.చంద్ర మోహన్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేష్, న్యాయవాదులు మమత, స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఇవేస్ట్ అవగాహన కార్యక్రమం



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇ వేస్ట్ పై ప్రత్యేక అవగాహన సదస్సు, క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇవేస్ట్ అంటే ఏమిటి, దానిని ఏ విధంగా సేకరించాలి, సరైన పద్ధతిలో సేకరించకపోతే ప్రకృతికి, మానవాళికి కలిగే నష్టాలను ఉపాధ్యా యులు విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. పాఠశాలలో వ్యర్థాల సేకరణ కోసం ఏర్పాటు చేసిన ఆకుపచ్చ, నీలం, ఎరుపు, నలుపు రంగుల డబ్బాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఇవేస్ట్ వ్యర్థాలను ప్రత్యేకంగా కేటాయించిన నల్ల రంగు డబ్బాలోనే సేకరించి, వాటిని ప్రభుత్వం సూచించిన సంస్థలకు అందించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. అలాగే రీసైక్లింగ్ విధానం ద్వారా వీటిని కొత్త వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాల తయారీలో ఉపయోగించవచ్చని పేర్కొన్నారు. తమ ఇళ్ల నుండి ఇవేస్ట్‌ను సేకరించి పాఠశాలకు తీసుకొచ్చిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి. సరితా దేవి, వైస్ ప్రిన్సిపల్ నగేష్, ఎకో క్లబ్ ఇంచార్జ్ ఇవేస్ట్ కోఆర్డినేటర్ సి. శివకృష్ణ, ఎకో క్లబ్ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మానవత్వానికి నిలువెత్తు రూపం

కానిస్టేబుల్ సుమన్ ..

అత్యవసర వేళ రక్తదానం చేసి ప్రాణం కాపాడిన వైనం ..

26వ సారి రక్తదానం..

రియల్ హీరోపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రశంసలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త



శాంతిభద్రతల పరిరక్షణలోనే కాకుండా, ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడటంలోనూ ఖాకీలు ఎప్పుడూ ముందుం టారని జగిత్యాల కానిస్టేబుల్ సుమన్ మరోసారి నిరూపించారు. తోటి సిబ్బంది తల్లికి అత్యవసరంగా రక్తం అవసరమ వడంతో వెంటనే స్పందించి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. జగిత్యాల పట్టణంలోని తిరుమల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ తిరుపతి గౌడ్ మాతృమూర్తి లక్ష్మికి ఖిబి పాజిటివ్‌ఖి రక్తం అవసరమని వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని తిరుపతి గౌడ్ కానిస్టేబుల్ సుమన్ దృష్టికి తీసుకెళ్లడంతో, ఆయన ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే నేలవెల్లి బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి స్వయంగా రక్తదానం చేశారు. సమయానికి రక్తం అందజేసి ఓ నిండు ప్రాణాన్ని కాపాడారు. సుమన్ ఇప్పటివరకు 26 సార్లు రక్తదానం చేసి తన నిస్వార్థ సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కానిస్టేబుల్ సుమన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు. అత్యవసర సమయంలో స్పందించి ప్రాణదాతగా నిలిచిన సుమన్‌కు తిరుపతి గౌడ్ కుటుంబ సభ్యులు, రక్తదాతలు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, తిరుపతి రెడ్డి బ్లడ్ ఫౌండేషన్ ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఖాకీ దుస్తుల్లో సమాజ రక్షణే కాకుండా, ప్రాణరక్షణ బాధ్యతను కూడా నెరవేరుస్తున్న సుమన్ నిజమైన రియల్ హీరో అంటూ పలువురు కొనియాడారు.

భారతీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షురాలిగా సాంబారి కళావతి నియామకం

ధర్మ పరిరక్షణ, సేవా కార్యక్రమాల్లో ఆమె సేవలు అభినందనీయం

జగిత్యాల అర్బన్ (ప్రభాత వార్త ప్రతినిధి):



భారతీయ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంస్థ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా శ్రీమతి సాంబారి కళావతి నియమితులయ్యారు. ధర్మ సేవ, గో సేవ, ధర్మ పరిరక్షణ, ఆలయాల పర్యవేక్షణ మరియు సమాజ సేవలో ఆమె చూపుతున్న అంకిత భావాన్ని గుర్తించిన సంస్థ నాయకత్వం ఆమెకు ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. ఆమె సేవా నిబద్ధత, ఆలయాల పరిరక్షణలో అందిస్తున్న సహకారాన్ని పరిగణనలోకి తీసుకుని భారతీయ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంస్థ నేషనల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోల శివరామకృష్ణ ఈ నియామకానికి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో ధర్మ పరిరక్షణ, గో సంరక్షణ, ఆలయాల అభివృద్ధి మరియు హిందూ ధార్మిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి సాంబారి కళావతికి సంస్థ సభ్యులు, పలువురు ప్రముఖులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సంస్థ బలోపేతానికి, ధర్మ సేవకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

జాతీయస్థాయి సెస్టోబాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక

సెస్టోబాల్ క్రీడకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు

: డాక్టర్ వి. నరేందర్ రెడ్డి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త: క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలగడంతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు చురుగ్గా రాణించగలరని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని శివవీధి అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సెస్టోబాల్ పోటీల్లో అద్భుత ప్రతిభ చూపి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సెస్టోబాల్ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ, ప్రత్యేక గుర్తింపు ఉన్నాయని తెలిపారు. యువత ఈ ఆటపై ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారని, ఇది వారిలో శారీరక దృఢత్వాన్ని, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందిస్తుందని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ క్రీడకు, మన భారతదేశంలోనూ తగిన ప్రాధాన్యత లభిస్తుండడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇటీవల మల్యాలలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సెస్టోబాల్ పోటీల్లో స్థానిక పాఠశాలకు చెందిన విద్యార్థులు రుచిత (9వ తరగతి), హనుమాన్ సాయి (9వ తరగతి), సాత్విక (10వ తరగతి) అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఈ ప్రతిభ ఆధారంగా త్వరలో ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరగనున్న జాతీయస్థాయి సెస్టోబాల్ పోటీలకు వీరు ఎంపికైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విజేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయి పోటీలలోనూ విశేషంగా రాణించి తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని మరింతగా చాటాలని విద్యార్థులను ఆయన ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



బీర్పూర్ మండల కేంద్రంలో ఘనంగా దివ్యాంగ విద్యార్థుల క్రీడా పోటీలు

బీర్ పూర్ ప్రభాత వార్త.



సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో బీర్ పూర్ మండల కేంద్రంలో దివ్యాంగ విద్యార్థుల కోసం మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ క్రీడా పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమతమ ప్రతినను, క్రీడా ప్రతిభను చాటుకున్నారు. పోటీల అనంతరం జరిగిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగభూషణం మరియు స్థానిక ప్రధానోపాధ్యాయురాలు హేమలత ముఖ్య అతిథులుగా విచ్చేసి, విజేతలైన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి నాగభూషణం మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఇటువంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. శారీరక లోపాలు ఏ విద్యార్థి ప్రతిభకు కూడా అడ్డంకి కావని, ప్రతి విద్యార్థిలోని దాగున్న నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని స్పష్టం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు హేమలత మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోనూ చురుగ్గా పాల్గొని జీవితంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు అక్షయ్ కుమార్, ఐఈఆర్పీ శైలజ, ఉపాధ్యాయులు జనార్దన్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి సాత్విక్ ఎంపిక

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్‌లో 7వ తరగతి చదువు తున్న విద్యార్థి సాత్విక్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి అండర్14 విభాగంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన సాత్విక్‌ను బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ డి.సరితా దేవి, వైస్ ప్రిన్సిపాల్ నాగేష్, పి.డిలు అజీమ్, వినీత్‌లతో పాటు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే శారీరక, మానసిక వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ సాత్విక్ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు.

సబ్సిడీపై పెసర, మొక్కజొన్న విత్తనాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జాతీయ ఆహార భద్రత పథకం – మిషన్ ఆన్ ఆత్మనిర్భరత ఇన్ పల్సెస్ పథకంలో భాగంగా రైతులకు సబ్సిడీపై పెసర్లు, మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి జ్యోతి తెలిపారు. విత్తనాలు అవసరమైన రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు వివరాలతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఈఓలు) లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కరీంనగర్ నుంచి శబరిమలకు మహాపాదయాత్ర ప్రారంభం

45 రోజుల పాటు అయ్యప్ప స్వాముల పాదయాత్ర
డిసెంబర్ 12న శబరిమల దర్శనం

కరీంనగర్, ప్రభాతవార్త :



భక్తిశ్రద్ధలతో కరీంనగర్ నుంచి శబరిమలకు అయ్యప్ప స్వాముల మహాపాదయాత్ర ప్రారంభమైంది. భగత్‌నగర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో గడప నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో మంగళంపల్లి రాజేశ్వర శర్మ ఇరుముడి కట్టించారు. అనంతరం కావేటి పరమేశ్వర గురుస్వామి కొబ్బరికాయ కొట్టి, జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. 45 రోజుల పాటు సాగే ఈ మహాపాదయాత్రలో భాగంగా కరీంనగర్ నుంచి హైదరాబాద్ మీదుగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల మీదుగా అయ్యప్ప స్వాములు శబరిమలకు చేరుకోనున్నారు. డిసెంబర్ 12న అయ్యప్ప స్వామిని దర్శించుకోనున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని, పెద్దపల్లి, జగిత్యాల ప్రాంతాలతో పాటు మంచిర్యాల జిల్లా మందమర్రి నుంచి మొత్తం 60 మంది స్వాములు ఈ యాత్రలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా గడప నాగరాజు గురుస్వామి మాట్లాడుతూ భక్తుల సహకారంతో పాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశీస్సులతో పాదయాత్ర ప్రారంభించామని తెలిపారు. యాత్ర విజయవంతంగా సాగి, స్వాములంతా క్షేమంగా తిరిగి చేరుకోవాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. అనంతరం గిద్ద పెరుమాండ్ల స్వామి దేవాలయంలో 9వ డివిజన్ కార్పొరేటర్ పడిశెట్టి వసంత లక్ష్మి, భూమయ్య దంపతులు అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ యాగండ్ల అనిల్ కుమార్, ప్రధాన అర్చకులు మంగళంపల్లి రాజేశ్వర శర్మ, డింగరి చాణిక్య, కావేటి పరమేశ్వర గురుస్వామి, డి. సంపత్ గురుస్వామి, పోలు సత్యనారాయణ గురుస్వామి, పెద్దపల్లి సాయన్న గురుస్వామి, రుద్రాక్ష కృష్ణ, శ్రావణ్ స్వామి, రంజిత్ స్వామి, గ్యాస్ శ్రీను స్వామి, హరి స్వామి, జీవన్ స్వామి, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాలల భద్రత అందరి బాధ్యత

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి
సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్

కరీంనగర్, ప్రభాతవార్త :



బాలల హక్కుల పరిరక్షణ, వారిపై జరిగే నేరాల నివారణకు చట్టాలు పటిష్టమైన రక్షణ కల్పిస్తున్నాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ అన్నారు. ప్రతి చిన్నారికి సురక్షి తమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నాల్సా), తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మార్గదర్శకత్వంలో చేపట్టిన 'సురక్షి త్ బచ్పన్ అభియాన్'లో భాగంగా బుధవారం కరీంనగర్‌లోని మంకమ్మతోట ధన్గర్‌వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడో రోజు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన యశ్వంత్ సింగ్ విద్యార్థులకు బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, నేరాల నివారణపై అవగాహన కల్పించారు. నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు 18 ఏళ్లలోపు బాలబాలికలను లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, ఇతర లైంగిక నేరాల నుంచి రక్షి ంచేందుకు పోక్సో చట్టం–2012 రూపొందించారని యశ్వంత్ సింగ్ వివరించారు. ఈ చట్టం కింద నేరాలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటారని, కేసుల విచారణకు ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలిపారు. బాధిత చిన్నారుల గుర్తింపు, వ్యక్తిగత వివరాలు బయటకు రాకుండా వారి గోప్యత, గౌరవాన్ని కాపాడటం అత్యంత ముఖ్యమన్నారు. వేధింపులను నిరక్ష ్ల్లి చేయొద్దుబాలలపై నేరం జరిగినట్లు తెలిసినా, అనుమానం కలిగినా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లలు తమకు ఎదురయ్యే ఇబ్బందులు, వేధింపుల గురించి భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు చెప్పేలా ప్రోత్సహించాలన్నారు. ఎవరైనా అసౌకర్యానికి గురిచేసినా, అనుచితంగా ప్రవర్తించినా మౌనంగా ఉండకుండా సహాయం కోరాలని విద్యార్థులకు సూచించారు. పిల్లలు తమ సమస్యలను వెల్లడించినప్పుడు వారిని నిందించకుండా, వారి మాటలను శ్రద్ధగా విని అవసరమైన సహాయం అందించాలని పెద్దలకు పిలుపునిచ్చారు. బాలల భద్రత పోలీసు, న్యాయవ్యవస్థ, విద్యాసంస్థలకే పరిమితం కాదని, కుటుంబాలు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. చట్టాలపై అవగాహనతోపాటు సామాజిక చైతన్యం పెంపొందించినప్పుడే చిన్నారులకు సురక్షి త వాతావరణం కల్పించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఏ. కిరణ్ కుమార్, టూటౌన్ ఎస్సై నరేష్ రెడ్డి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిళ్లు ఎలుగు తన్మయి, మర్రి భావన, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గొట్టే ప్రమోద, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నషా ముక్త్ భారత్ కోసం కృషి చేద్దాం.

పోలీస్, ఇతర శాఖల సమన్వయంతో డ్రగ్స్ నివారణపై పకడ్బందీ చర్యలు.
చాక్లెట్లు, ఇతర తినుబండారాల విషయంలో జాగ్రత్తలు పాటించాలి
.టోల్ ఫ్రీ నెంబర్ 14445పై విస్తృతంగా అవగాహన కల్పించాలి.
యువత, విద్యార్థుల ప్రవర్తనను నిరంతరం పర్యవేక్షి ంచాలి
.మత్తు పదార్థాల దుష్పరిణామాలపై విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

కరీంనగర్,కలెక్టర్ చిత్రా మిశ్రా

.కరీంనగర్,ప్రతినిధి,ప్రభాత వార్త :

నషా ముక్త్ భారత్ కోసం అందరం కృషి చేద్దామని జీవితాలను చిన్నాభిన్నం చేసే పొగాకు, గుట్కా తదితర మత్తు పదార్థాల అలవాట్లకు ప్రతి ఒక్కరూ దూరం ఉండాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ, ఓయూ ఎన్ఎస్ఎస్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నషాముక్త్ భారత్, నషాముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ 2047 అవగాహన కార్యక్రమానికి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో వర్చువల్ గా వీక్షి ంచారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన వర్చువల్ కార్యక్రమానికి ఎస్ఆర్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. వర్చువల్ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితంతోపాటు కుటుంబానికి, సమాజానికి నష్టం కలిగిస్తుందన్నారు. మాదకద్రవ్య రహిత సమాజ స్థాపన కోసం ప్రతి పౌరుడు బాధ్యతతో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాల (డ్రగ్స్) నియంత్రణకు పోలీస్, చైల్డ్ వెల్ఫేర్, విద్యా శాఖ, తదితర శాఖల సమన్వయంతో పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. విద్యార్థులు యువత చాక్లెట్లు, ఇతర తినుబండారాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా వాటి కవర్లు, ప్యాకెట్లపై ఉన్న అంశాలు చదవాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం తో కలిగే దుష్పరిణామాలను తప్పనిసరిగా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డ్రగ్స్ సరదా కోసం మొదలై.. తరువాత అలవాటుగా మారి జీవితాలను అంధకారంలోకి తీసుకెళ్తుందన్నారు. విద్యార్థులు, యువత ప్రవర్తనను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో టోల్ ఫ్రీ నెంబర్ 14445పై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం కలెక్టర్.. వివిధ శాఖల అధికారులు, ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు, విద్యార్థులతో నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేశారు. మహా ర్యాలీ అంతకుముందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ శాఖ చైర్మన్ సంగేం లక్ష్మణరావు, మేనేజింగ్ కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో 'నషాముక్త్ భారత్' (మాదకద్రవ్య రహిత భారతదేశం) అవగాహన ర్యాలీ గీతా భవన్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ , ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, డీఎంహెచ్వో రాజ్ గోపాల్ రావు, వివిధ కళాశాలల విద్యార్థులు, ఎన్సీసీ క్యాడెట్లు, ఉద్యోగ సంఘాల నాయకులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ శాఖ కార్యదర్శి ఊటుకూరి రాధాకృష్ణారెడ్డి, కార్యదర్శి కనపర్తి మనోహర్ రావు, ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి కుందారపు మహేశ్వర్ కోల అన్నారెడ్డి శ్రీహరి రెడ్డి రాగి శ్రీనివాస్ చిదుర సురేష్ రాజిరెడ్డి రాకేష్ పెద్ది విద్యాసాగర్ గోనే శ్రీనివాస్ ఎలగందుల మునీందర్ నరేందర్, టీఎన్జీవోల జిల్లా, రాష్ట్ర సంఘం నాయకులు, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైన ఆల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ విద్యార్థి

కొత్తపల్లి, ప్రభాతవార్త



కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ పి . శ్రీహాస్ (9 వ తరగతి) అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి రోలర్స్ స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభకు హాల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులకు ఒత్తిడి నుండి ఉపశమనం లభించడమే కాకుండా వివిధ కార్యక్రమాలను చాలా హుషారుగా చేపట్టవచ్చని తద్వారా విజయాలను నమోదు చేయవచ్చని అన్నారు రోలర్ స్కేటింగ్ కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్నదని చాలామంది ఈ క్రీడను ఎంపిక చేసుకుంటున్నారని ప్రధానంగా ఈ క్రీడా ద్వారా జరిగే లాభాలు చెప్పారు. క్రీడల ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులను వివిధ పోటీలకు ఎంపిక చేస్తున్నామని కావలసిన వనరులను సైతం సమకూర్చుతున్నామని తమ విద్యార్థి జోనల్ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో అండర్ 15 విభాగంలో అద్భుతమైన క్రీడ ప్రదర్శన కనబర్చడమే కాకుండా వచ్చేనెల 10, 11 , 12 తేదీలలో నిర్వహింపబడే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనరని హర్షం వ్యక్తం చేశారు. విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి జాతీయస్థాయి పోటీలలోను అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు

ఎస్ఆర్ఆర్ కళాశాల లో ఆపదమిత్ర శిక్షణ

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



మంచిర్యాల జిల్లా గుడి పేటలో ఉన్న 13 బెటాలియన్ శిక్షణ కేంద్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఎస్ ఆర్ ఆర్ కళాశాల నుండి 91 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శిక్షణ రెండవ రోజు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు లేదా ఎముకలు విరిగినప్పుడు ప్రమాదాలలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లలో విరిగిన ఎముకలు కట్టు కట్టే విధానం, ప్రాథమిక చికిత్స అందించే విధానం, హృదయ స్పందనలు ఆగిపోయినప్పుడు లేదా శ్వాస ఇబ్బందు అయినప్పుడు (హార్ట్ ఎటాక్) సిపిఆర్ చేసే విధానాన్ని శిక్షకులు ప్రత్యక్షంగా చేసి చూపించడమే కాకుండా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చేత యువ ఆపద మిత్ర అనే శిక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ పాల్గొని సిపిఆర్ చేయడం నేర్చుకున్నారు. ఈ శిక్షణలో శిక్షకులు వెంకటేష్ గూండా రాకేష్, తోగరు దిలీప్, సింగని రంజిత్, ఎత్తిన రాజశేఖర్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని అశోక్ సమన్వయం చేశారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కాంపెల్లి అర్జున్, డాక్టర్ గుర్రం రాజేందర్, ఎలిజిబెత్ రాణి, డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ మెట్టు వెంకటేశ్వర్లు తెలియజేశారు, వీరిని ప్రిన్సిపల్ కల్వకుంట్ల రామకృష్ణ అభినందించారు.

రైతుల ఆవేదన, కన్నీళ్లు ఎమ్మెల్యేకి కనిపించడం లేదా.

బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు విమర్శలు

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:



పంటలు లేక, తీవ్రమైన నీటి కరువుతో అల్లాడుతున్న జమ్మికుంట మండలాన్ని ప్రభుత్వం వెంటనే "కరువు మండలం"గా ప్రకటించి, నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. జమ్మికుంట మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పట్టణ, మండల బిజెపి శాఖల ఆధ్వర్యంలో బుధవారం జమ్మికుంట బస్టాండ్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాల ప్రకటనపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "మండలంలో నీటి కరువు రావడం వల్ల రైతులు సాగుకు దూరమై తీవ్ర మనోవేదనకు గురవుతున్నారనీ, పంటలు ఎండిపోయి రైతులు కన్నీరు మున్నీరు అవుతుంటే, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఏం చేస్తున్నారు? నియోజకవర్గంలో తాండవిస్తున్న కరువు పరిస్థితులు, రైతుల అవస్థలు ఎమ్మెల్యే కంటికి కనిపించడం లేదా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాపై కృష్ణారెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు ప్రభుత్వం కరువు మండలాల జాబితాను కేవలం మొక్కుబడిగా మాత్రమే ప్రకటించిందన్నారు. కరువు మండలాలను ఎంపిక చేయడానికి ఉపయోగించిన అధికారిక గణాంకాలు సరిగా లేవనీ,జాబితాను చూస్తేనే ఇది ఎంత అశాస్త్రీయంగా తయారుచేశారో అర్థమవుతోందనీ ఘాటుగా వ్యాఖ్యానించారు. తీవ్రమైన లోటు వర్షపాతం నమోదు కావడం, పొలాలన్నీ బీళ్లుగా మారి రైతులు నీటికి తల్లడిల్లుతున్నా ఆ మండలాలను జాబితాలో చేర్చకపోవడం బాధాకరమన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఇల్లందకుంట, జమ్మికుంట, వీణవంక ప్రాంతాల్లో అత్యల్ప వర్షపాతం నమోదై, సాగునీరు లేక తీవ్ర కరువు పరిస్థితులు తలెత్తాయన్నారు. ఆయా మండలాలు కరువు జాబితాలోకి వచ్చే అర్హత కలిగి ఉన్నాయనీ, అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయికి వచ్చి రైతులతో మాట్లాడితేనే అసలు వాస్తవాలు తెలుస్తాయన్నారు. ముఖ్యంగా ఆ మండలాలను తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలనీ, ఎండిపోయిన పంటలకు తగిన నష్టపరిహారం చెల్లించడంతో పాటు, రైతాంగానికి వెంటనే ప్రత్యామ్నాయ సాగునీటి సౌకర్యాలు కల్పించాలనీ ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు రాజకీయ లబ్ధిని, రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి, వాస్తవికత ఆధారంగా కరువు ప్రభావిత రైతులకు భరోసా కల్పించే చర్యలు చేపట్టాలనీ,రైతుల సమస్యలపై ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గంగాడి కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మండల అధ్యక్షులు దొంతరవేన రమేష్ యాదవ్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, మండల, పట్టణ నాయకులు, సర్పంచ్ లు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు

ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకస్మిక తనిఖీ

రోగులకు అందుతున్న సదుపాయాలపై ఆరా

..జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని రాత్రి 10 గంటల సమయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలోని వార్డులను కలియదిరిగి, రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు, ఇతర సౌకర్యాల గురించి స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఆసుపత్రి సిబ్బంది డ్యూటీ హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, విధుల్లో ఎవరెవరు ఉన్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంట కౌన్సిలర్లు భారతి బాలాజీ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పుణ్య బాబు, మొగిలి, రాజ్ కుమార్, వెన్నెల నవీన్, మహమ్మద్ ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు..

బీజేపీ నేత గంగిశెట్టి రాజు క్షమాపణలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై, రాజ్యాంగంపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకుడు గంగిశెట్టి రాజుపై దళిత సంఘాలు పోలీసులకు ఫిర్యాదు చేశాయి. దీంతో ఆయన స్పందిస్తూ.. పొరపాటున చేసిన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని, దళిత, ప్రజా సంఘాలకు బహిరంగ క్షమాపణలు చెబుతున్నానని ప్రకటించారు. మరోవైపు ఈ ఘటనపై ఆగ్రహించిన దళిత, ప్రజా సంఘాల నాయకులు హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. అంబేద్కర్‌ను కించపరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారం రామచందర్, నేతలు వేల్పుల ప్రభాకర్, కొలిపాక సమ్మయ్య, తునికి సమ్మయ్య, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలాన్ని ప్రకటించాలని అటెండర్ వినతి పత్రం

మధ్యాహ్నం 12 గంటలైనా కార్యాలయానికి రాని అధికారులు.

కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం ..... బిజెపి నేతలు.

వీణవంక, ప్రభాతవార్త:



వీణవంక మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ మండల బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్ ఆధ్వర్యములో బిజెపి నేతలు బుధవారం తహసిల్దార్ కార్యాలయానికి 12 గంటలకు వెళ్లగా అధికారులు ఎవ్వరు అందుబాటు లో లేకవడముతో చేసేది లేక అటెండర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన పాటించని అధికారులపై తక్షణమే జిల్లా కలెక్టర్ తో సంబంధిత ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్సింహ రాజు,వెంకట్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగేశ్వర్ రెడ్డి,మండల నేతలు ఎనగంటి శ్రీనివాస్,ఆదిరెడ్డి ప్రధాన కార్యదర్శులు కుమార్,శ్రీనివాస్ రెడ్డి లతో పాటు వివిధ గ్రామాల బిజెపి ప్రజాప్రతినిధులు,నేతలు పాల్గొన్నారు.

వివాదానికి దారితీసిన రెండు బొడ్రాయిల ఏర్పాటు.

వీణవంక, ప్రభాతవార్త:



వీణవంక మండలము రెడ్డిపల్లి గ్రామములో రెండు వర్గాలు రెండు బొడ్రాయి ల ఏర్పాటు బుధవారం వివాదానికి దారితీసింది.అదే గ్రామ సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు బొడ్రాయి ఏర్పాటుకు గత పది రోజుల క్రితం భూమి చేశారు.మరో వర్గం అదే గ్రామ మాజీ సర్పంచ్ అడిగొప్పుల సత్యనారాయణ సర్పంచు ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన హామీకి గ్రామానికి మరో బొడ్రాయి అవసరముందని,దీనిపై మాట్లాడుకునేందుకు గ్రామ పంచాయతీ వద్దకు రావాలని ఈ వర్గం మంగళవారం గ్రామములో దండోరా వేయించాడు.కాగా సర్పంచ్ వర్గం అక్కడి రామని,గ్రామంలో నీ పాత బొడ్రాయి రావాలని కోరడంతో గ్రామస్థులంతా పాత బొడ్రాయి వద్దకు వెళ్ళారు.వీటి ఏర్పాట్లపై ఒక వర్గం ఒకటే ఉండాలని,మరొక వర్గం రెండు కావాలని వాదోపాదాలు చేసుకోవడంతో సమాచారమందుకొన్న ఎస్సై ఆవుల తిరుపతి అక్కడి వెళ్లి జరిగిందంతా తెలుసుకొని ,ఇరు వర్గాల తో మాట్లాడగా సామరస్యంగా పరిష్కరించుకుంటామని హమీ ఇవ్వడంతో వెళ్ళిపోయాడు.



గోవా ఫిట్నెస్ క్యాంపుకు ఎంపికైన కాకతీయ పాఠశాల విద్యార్థులు

..జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



చెందికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాల గోవా ఫిట్నెస్ క్యాంపుకు ఎంపికయ్యారు. కాకతీయ పాఠశాల విద్యార్థులు స్టేట్ ఐపీఎల్ సెలక్షన్స్ కోసం హైదరాబాద్ లో ఎన్సీ ఎల్ (నేషనల్ క్రికెట్ లీగ్) మూడు రోజుల పాటు నిర్వహించిన ట్రయల్స్ లో జమ్మికుంట కాకతీయ స్కూల్ కు చెందిన ముంజాల విష్ణేష్, మేర్ల మణికంఠ, ఆరేల్లి అశ్విని సాయి, మియాపురం స్నేహిత్ లు ఎంపికయ్యారు. డిసెంబర్ లో గోవాలో నిర్వహించనున్న ఫిట్నెస్ క్యాంపుకు వీరు హాజరు కానున్నారు. కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ ఆవిర్నేని సుధాకర్ రావు క్రికెట్ లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు.

ఏరియా ఆసుపత్రికి రాష్ట్రస్థాయి కాయకల్ప అవార్డు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ప్రభుత్వ ఆసుపత్రి అంటేనే అపరిశుభ్రత అనే అపోహలను చెరిపేస్తూ హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. ఆసుపత్రిలో పరిశుభ్రత, పరిసరాల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో రాష్ట్రస్థాయి ఖికాయకల్పఖి అవార్డుకు ఎంపికైనట్లు ఆసుపత్రి సూపరిండెంట్, ఆర్ఎంఒ తెలిపారు. రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడంలో ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బంది చూపుతున్న శ్రద్ధకు ఈ అవార్డు దక్కింది. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు, పారిశుధ్య నిర్వహణ మెరుగుపడటం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రధాన ఆధారమైన ఈ ఆసుపత్రికి ఈ అవార్డు రావడం గర్వకారణమని, ఈ గుర్తింపుతో బాధ్యత మరింత పెరిగిందని, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మెరుగైన సేవలు, పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

క్షయ వ్యాధిపై అపోహలు, వివక్ష వీడాలి

హెల్త్ సూపర్‌వైజర్ రమేష్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



సమాజంలో క్షయ (టీబీ) వ్యాధి బాధితులపై ఉన్న అపోహలు, సామాజిక ముద్రను పారద్రోలాలని చెల్పూర్ పిహెచ్‌సీ ఆరోగ్య పర్యవేక్షకులు ఎస్. రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం హుజూరాబాద్ మండల సమాఖ్య కార్యాలయంలో ఖిటీబీ ముక్త్ భారత్ అభియాన్ఖిలో భాగంగా కేంద్ర క్షయ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో ఆన్‌లైన్ అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖిటీబీ జోష్ఖి బృందాల విధులు, క్షేత్రస్థాయిలో వాటి పనితీరును నోడల్ అధికారులు, బృంద సభ్యులకు వివరించారు. టీబీ నిర్మూలనలో యువత, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. ప్రజల్లో అవగాహన పెంచి, వ్యాధి లక్షణాలను ముందస్తుగా గుర్తించి పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే వ్యాధి నిర్ధారణ అయిన వారికి చికిత్స పూర్తయ్యే వరకు అండగా నిలవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఒ శ్రీనివాస్, ఎంపీహో రాజేందర్, సర్పంచులు కిరణ్, దయాకర్, పలువురు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, టీబీ యూనిట్ హెల్త్ విజిటర్ నిశాంత్ తదితరులు.

రైతు ఏడ్చిన వ్యవసాయం.. రాజ్యం ఎన్నటికీ బాగుపడదు

పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి వ్యాఖ్య

కాళేశ్వరం జలాలతో పంటలను కాపాడాలని సైకిల్ యాత్రకు సంఘీభావం



పెద్దపల్లి, ప్రభాతవార్త: రైతు ఏడ్చిన వ్యవసాయం, రాజ్యం ఎన్నటికీ బాగుపడదని పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి పేర్కొన్నారు. ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు వృథాగా పోతున్న కాళేశ్వరం జలాలను ఎత్తిపోసి తక్షణమే సాగునీరు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో మేడిగడ్డ నుంచి ప్రారంభమైన సైకిల్ యాత్రకు బుధవారం బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధులతో కలిసి ఆమె సంఘీభావం తెలిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్నెపల్లి పంప్‌హౌస్‌లో సుమారు 2 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నందున నీటి లభ్యతపై స్పష్టతనిచ్చి రైతుల పంటలను రక్షించాలని కోరారు. కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును రైతుల ప్రయోజనాల కోసం సమర్థంగా వినియోగించాలని సూచించారు. రైతులకు ఉచిత విద్యుత్, సాగునీరు అందించడంతో పాటు ధాన్యం కొనుగోలు, రైతుబంధు, బోనస్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెల్ఫ్ డిక్లరేషన్ నిబంధనలను ఉపసంహరించి క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీ ఆర్ ఎస్ పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాశీపాక వాసు, సురేష్, పల్లె మధు, విన్నం సుజాత రవీందర్, నాంపాని సురేష్ బాబు పాల్గొన్నారు.



ఎల్‌నినోను సమష్టిగా ఎదుర్కొందాం..

ఆరు నెలల కరువు పరిస్థితులకు సిద్ధంగా ఉండాలి..

ఉపాధి హామీ పనులను విస్తృతం చేయాలి.. మంత్రి సీతక్క

సుల్తానాబాద్, ప్రభాతవార్త: ఎల్‌నినో ప్రభావంతో రానున్న ఆరు నెలల్లో ఎదురయ్యే కరువు పరిస్థితులను సమష్టిగా ఎదుర్కొనేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని సెర్ప్ కార్యాలయం నుంచి పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులతో పాటు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.రానున్న ఆరు నెలల్లో కరువు పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ సంఖ్యలో పనులను గుర్తించాలని మంత్రి సూచించారు. తద్వారా కూలీలకు విస్తృతంగా ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత నిర్మాణం, జలసిరి కార్యక్రమాల అమలుపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. గ్రామాల్లో అవసరమైన చోట వీవో భవనాలు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించి మంజూరులు పొందాలని సూచించారు. మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పనులు పూర్తయిన 15 రోజుల్లోగా బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అధికారుల హాజరుపీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిశోర్, కమిషనర్ దివ్య, సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శనరావు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, వ్యవసాయ శాఖ అధికారి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, నీటిపారుదల శాఖల సహాయ ఇంజినీర్లు, పశువైద్యాధికారి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

శాస్త్రీయ సాగుతో అధిక దిగుబడులు సాధించాలి

జనగామలో పొలంబడి కార్యక్రమం

ఎన్టీపీసీ, ప్రభాతవార్త: వ్యవసాయంలో శాస్త్రీయ, ఆధునిక పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు.జనగామ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త సంపత్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.వరి సాగులో ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, తెగుళ్లు, పురుగుల నివారణ, పంట కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.పురుగుమందులను అవసరమైన మేరకే వినియోగించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వరికి బదులుగా మినుము, పెసర, శనగ, వేరుశనగ, మొక్కజొన్న, జొన్న, నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోకల శ్యామణి రమేష్, మండల వ్యవసాయ అధికారి కె. ప్రకాశ్, వ్యవసాయ విస్తరణ అధికారి యోజన, అభ్యుదయ రైతులు, యువ రైతులు పాల్గొన్నారు.



పీఎం శ్రీ క్రీడోత్సవాల్లో పోత్కపల్లి పాఠశాల విద్యార్థుల సత్తా

8 మంది బంగారు పతకాలు... రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని పోత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి పీఎం శ్రీ పాఠశాలల క్రీడోత్సవాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పీఎం శ్రీ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యార్థులు ఈ విజయాన్ని సాధించడంలో కీలకపాత్ర పోషించిన వ్యాయామ ఉపాధ్యాయులు వేల్పుల హరికృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఎనిమిది మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించడం పాఠశాలకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

చిన్నారులకు ప్రాయోగిక జ్ఞానం అందించడమే లక్ష్యం

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి నరేందర్‌రెడ్డి..

సుల్తానాబాద్, ప్రభాతవార్త: విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు ప్రాయోగిక జ్ఞానాన్ని అందించడమే లక్ష్యమని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. నరేందర్‌రెడ్డి అన్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు తమ విద్యాసంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం సుల్తానాబాద్‌లోని ఆల్ఫోర్స్ పాఠశాలకు చెందిన నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులను స్థానిక రైల్వే స్టేషన్ సందర్శనకు తీసుకెళ్లారు.ఈ సందర్భంగా డా. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే విద్యార్థులకు పరిసరాలపై అవగాహన కల్పించడంతో పాటు నిత్యజీవితంలో ఉపయోగపడే అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకునేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైల్వే స్టేషన్ సందర్శన ద్వారా రైళ్ల రాకపోకలు, ప్రయాణికులకు అందించే సేవలు, రైల్వే సిబ్బంది నిర్వహించే విధులపై చిన్నారులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. విద్యా పర్యటనల ద్వారా విద్యార్థుల్లో పరిశీలనా శక్తి, ఆసక్తి, విషయ పరిజ్ఞానం పెరుగుతాయని వివరించారు. చిన్నారులు రైల్వే స్టేషన్‌లోని వివిధ విభాగాలను ఆసక్తిగా పరిశీలిస్తూ పలు విషయాలను తెలుసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



పేద కుటుంబానికి హరీష్ రెడ్డి అండా...

ఎన్టీపీసీ, ప్రభాతవార్త: రామగుండం, అక్టోబర్ 28: రామగుండం కార్పొరేషన్ 23వ డివిజన్ మాతంగి కాలనీకి చెందిన రెడ్డి విమల అనారోగ్యంతో మృతి చెందగా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆమె కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్ రెడ్డి అండగా నిలిచారు. స్థానిక నాయకులు కంకల దేవేందర్ ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన హరీష్ రెడ్డి సూచన మేరకు కుటుంబానికి నిత్యావసర సరుకులతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మరుపాక రమేష్, నిర్లా వినయ్, రాచర్ల సాగర్, కాపారబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి యువత కృషి చేయాలి

సీఐ ప్రవీణ్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ సూచించారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల మార్గదర్శకత్వంలో చేపట్టిన నషా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ డ్రగ్స్‌కు దూరంగా ఉండటం ద్వారా జీవితాన్ని కాపాడుకోవచ్చని, యువతను మత్తు పదార్థాల బారి నుంచి రక్షించడం సమాజ బాధ్యతని పేర్కొన్నారు. ప్రజాహిత కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం తీసుకొస్తున్న రెడ్ క్రాస్ జిల్లా కమిటీ సేవలను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ సురేందర్ కుమార్, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఎరబాటి వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు కావేటి రాజగోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు సాదుల వెంకటేశ్వర్లు, కోశాధికారి పంపాటి శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు డీవీఎస్ మూర్తి, సంపత్ రావు, వేల్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండిని కరువు మండలంగా ప్రకటించాలి

బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, రైతులను రైతు కూలీలను చేతివృత్తుల వారిని ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బిజెపి రూరల్ మండలాధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో ఈ మేరకు బిజెపి నాయకులు చొప్పదండి డిప్యూటీ తహసిల్దార్ సర్దార్ మన్ మిత్ సింగ్‌కు వినతిపత్రం సమర్పించారు గ్రామాల్లో కూడా తాగునీటి ఎద్దడి రానున్నందున గ్రామ పంచాయతీల వారీగా నీటి ఎద్దడి నివారణకు ప్రణాళికను రూపొందించాలని, కరువు పరిస్థితుల వలన బావులు ఎండిపోయి ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాలువ నీళ్లు కూడా రానందున పంట నష్టపోతున్న రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేయాలని, పొలాలు బీళ్ళు ఉండే ప్రమాదం ఉన్నందున కూలీలకు ప్రభుత్వం హామీ ఇచ్చిన సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున ఇవ్వవలసిన మూడు సంవత్సరాల పెండింగ్ నిధులు ప్రతి కూలికి 36000 చొప్పున విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతుల రుణాలపై వడ్డీని మాఫీ చేయాలని దీర్ఘకాలిక రుణాల కిస్తులను వాయిదా వేయించాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా



అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయ ణజిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గొల్లగట్టయ్య, మండల ప్రధాన కార్యదర్శులు జిట్ట కుమార్ కొమ్ము రమేష్ ,ఎడ్ల సురేష్, చల్ల అనూష్, సీనియర్ నాయ కులు తోట కోటేష్ ,భైరగోని కిట్టు గౌడ్, తిరుపతి గౌడ్, జక్కుల శంకర్, తాటికొండ కుమార్, రాపెల్లి శ్రీనివాస్, మంచి కట్ల మల్లేష్, కళ్లెం మనిష్ రెడ్డి, అమర కొండ తిరుపతి, గుండె వెంకటేష్,గుర్రం సమం ంసింహా రెడ్డి, సాదుల రమేష్, వడ్లూరి సుధాకర్, ముద్దం చందు పాలోజి వెంకట రమణ, అఖిల్, లింగంపల్లి కళ్యాణ్, మ్యాకల రాములు మడ్డి పరుశ రాములు, రాజేందర్, పోరండ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రసాయన ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు చూడాలి

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో బుధవారం ఖేత్ బచావో అభియాన్ 2026 లక్ష్యాలపై రైతులకు అవగాహన కల్పించారు. చొప్పదండి మండల వ్యవసాయ అధికారి భూసార పరిరక్షణ, భూసార పరీక్షలు, సమతుల్య ఎరువుల కోల్పినియోగం, పంట అవశేషాల నిర్వహణ, నీటి ల ఆవశ్యకతను వివరించారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం కీటక శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, పంట కోత తర్వాత అవశేషాలు కాల్చకూడదని పొలంలోనే కలియ దున్నాలని, పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగు, సాగు ఖర్చుల తగ్గింపుపై , ఆరుతడి పంటల సాగు సూచనలు చేశారు. అలాగే ఉద్యానవన అధికారి స్వాతి ఉద్యాన పంటల సాగు, ఆయిల్‌పామ్ సాగు, డ్రిప్ స్ప్రింక్లర్ పద్ధతులు, మల్చింగ్ ద్వారా నీటి సమర్థ వినియోగం, వాటి సబ్సిడీ గురించి వివరించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించి, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కె వి కె శాస్త్రవేత్త



శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పెంచాల శ్రీనివాస్, ఉపసర్పంచ్, మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్, హెచ్ ఒ స్వాతి, ఎ ఇ ఒ సంపత్, బిటిఎం స్రవంతి, పి ఎ సి ఎస్ డైరెక్టర్, రైతులు పాల్గొన్నారు. అలాగే వెదురుగట్టలో పాలంబడి కార్యక్రమం నిర్వహించి రైతులకు శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి పలు సూచనలు చేశారు.

రైతులు వరి పంట అవశేషాలను కాల్చవద్దు

వ్యవసాయ అధికారి చంద్ర దీపక్

మల్యాల, ప్రభాతవార్త; ఎల్నినో ప్రభావం వల్ల రైతులు ఆరుతడి పంటలను వేసుకోవాలని మల్యాల మండలం వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ కోరారు, బుధవారం మండలంలోని మద్దుట్ల లో కేత్ బచావో అభియాన్ కార్యక్రమం సందర్భంగా రైతులతో సమావేశం నిర్వహించారు, వరి పంట తర్వాత అవశేషాలను కాల్చడం వల్ల నేల ఆరోగ్యం, పర్యావరణం ,కాలుష్యం ప్రభావం చూపుతోందన్నారు, రైతులు ఎట్టి పరిస్థితుల్లో వరి కోతల తర్వాత అవశేషాలను కాల్చకుండా, పశువులకు గ్రాసం లేదా భూమిలోనే కలియ దున్నాలని పిలుపునిచ్చారు, అంతేకాకుండా రైతులు ఆరు తడి పంటలైన మొక్కజొన్న, పెసర ,మినుములు, శనగలు ,నూనె గింజలు, పొద్దుతిరుగుడు ,వేరుశనగ వంటి పంటల వైపు దృష్టి సారించాలన్నారు, అంతేకాకుండా ఉద్యాన శాఖ పరిధిలోని కూరగాయలు, ఆయిల్ ఫామ్ లను డ్రిప్ వంటి సౌకర్యంతో సాగు చేసుకోవాలన్నారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంకుర్తి తిరుపతి, ఏ ఈ ఒ శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజు, రైతులు కట్ట రవీందర్, చాప మహేష్, పెంచల తిరుపతి పాల్గొన్నారు,



కరువు మండలంగా ప్రకటించాలి :

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కనుమల్ల గణపతి...

రామడుగు, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో రామడుగు మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని కోరుతూ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కనుమల్ల గణపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించిన మండలాలలో రామడుగు మండలం లేకపోవడం దురదృష్టకరం అని వారు అన్నారు.కరీంనగర్ జిల్లాలో అతి తక్కువ వర్ష



శాతం రామడుగు మండలంలోనే ఉందని మరి ఇక్కడి అధికారులు, ప్రజాప్రతినిధులు ఎం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే కరువు మండలలో రామడుగు మండలన్నీ వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డి,జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు కొలపురి రమేష్,మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్,గుంట అశోక్,మండల ఉపాధ్యక్షులు మాదం శివ, బద్దం లక్ష్మారెడ్డి, వేముండ్ల కుమార్,సందపలుకల మహేందర్ ఎడవెల్లి లక్ష్మణ్, వేముల రమేష్,మాడిశెట్టి జయంత్, పురేళ్ల రాజశేఖర్, వడ్లూరి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ప్యూరిఫైడ్ మిషన్ అందజేత

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలంలోని మానాల ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగు నీరు అందించేందుకుగాను రిటైర్డ్ లెక్చరర్ కండ్లే రాజయ్య తన అమ్మానాన్న రాజ నరసయ్య గంగవ్వల జ్ఞాపకార్థం వాటర్ ప్యూరిఫైడ్ యంత్రాన్ని విరాళంగా అందజేయగా, ఈ మేరకు బుధవారం పాఠశాలలో యంత్రాన్ని అమర్చి ప్రారంభించారు, కాగా, పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యార్థం దాత రాజయ్య అందజేయడం అభినందనీయమని ఈ సందర్భంగా , పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బలమూరి పాపారావు, పాఠశాల హెడ్మాస్టర్ రమేష్ తో పాటు ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు,

చొప్పదండి వార్త



రక్తదానం చేసి మరో ప్రాణం కాపాడండి

జిల్లా బీజేవైఎం అధ్యక్షులు సంగ నరేష్

చొప్పదండి,ప్రభాతవార్త: అత్యవసర సమయం లో రక్తదానం చేసి మరో ప్రాణాన్ని కాపాడా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అ దిశగా యువత ముందడుగు వేయాలని కరీంనగర్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు సంగ నరేష్ కోరా రు. ఈ మేరకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఇచ్చిన పిలుపుమేరకు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ చేపట్టిన రక్తదాన శిబిరం కార్యక్రమం లో సంగ నరేష్ పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ యువత స్వచ్ఛంద సేవా కార్యక్రమాల పట్ల మొగ్గు చూపాలని, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని నరేష్ కోరారు.



మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి

తగురు మామిడి పల్లెలో బోరు వేసిన కౌన్సిలర్

చొప్పదండి,ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో గురుమామిడి పల్లెలో ప్రచారం చేసే సమయంలో అక్కడి ప్రజలు నీటి కొరత ఉంది బోరు వేయించాల్సిందిగా కోరడంతో అదే సమయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు 15 వ ఫైనాన్స్ నిధుల కింద రెండు లక్షల నిధులు మంజూరు చేయడంతో బుధవారం చొప్పదండి మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ కొట్టే సునీత అశోక్ యుద్ధ ప్రాతిపదిక మీద బోరును వార్డు ప్రజల సమక్షంలో వేయించారు. బోరు వేసినానంతరం మోటార్ కూడా బిగించడం జరుగుతుందని కౌన్సిలర్ సునీత అశోక్ తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట నిలబెట్టుకుని ప్రజల ఆకాంక్షను నెరవేర్చారు. హామీ నెరవేర్చిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు పల్లె ప్రజలతోపాటు కౌన్సిలర్ కొట్టే సునీత అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కొట్టే చందు, గుర్రం గోపి తో పాటు ప్రజలు పాల్గొన్నారు.

నశాముముక్త్ భారత్ పై అవగాహన సదస్సు

చొప్పదండి,ప్రభాతవార్త: భారతదేశంలో మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నాశాముక్త్ కార్యక్రమంలో భాగంగా బుధవారం చొప్పదండి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఎం కవిత విద్యార్థులకు అవగాహన కల్పించారు. నశా అంటే మత్తు అని భారతదేశాన్ని మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలన్నారు. పిల్లలు సిగరెట్లకు, మత్తు పదార్థాలకు, మత్తు కలిగిన చాక్లెట్లకు గా ఉండాలని అన్నారు. ఫోన్ కు కూడా దూరంగా ఉండాలని సూచించారు. పిల్లలకు ఏదైనా ఆపద వస్తే 1098 నంబర్ కు ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జె శ్రీనివాస్, అంజనీ దేవి, పోలీస్ కానిస్టేబుల్ ప్రియాంక రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బాలల హక్కులు, భద్రతపై అవగాహన కల్పించాలి

వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్
ప్రభుత్వ బాలికల పాఠశాలలో పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
వేములవాడ టౌన్, ప్రభాతవార్త



వేధింపులను అరికట్టడంతో పాటు, వారి హక్కులు, భద్రతను పరిరక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ 'సురక్షి త్ బచ్పన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా బుధవారం వేములవాడ పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్‌లో పోక్సో చట్టంపై న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి అజయ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ.. బాలలపై జరిగే లైంగిక వేధింపులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బాలలకు రక్షణ కల్పించేందుకు పోక్సో చట్టం రూపొందించబడిందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు..ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ కోర్టు ఏపీపీ, ఏజీపీ అవధూత రజనీకాంత్, బొడ్డు ప్రశాంత్ కుమార్, న్యాయవాదులు,అర్బన్ ఎంఈఓసదానందం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బన్నాజీ, ఉపాధ్యాయులు, సీఆర్పీ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

ఏఐటీయూసీ నాయకులు కడారి రాములు
తమ సమస్యల పై ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించిన మధ్యాహ్న భోజన కార్మికులు
వేములవాడ టౌన్, ప్రభాత వార్త



ఆపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు ఏటియుసి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పిఏకు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా ఐఏటీయూసీ నాయకులు కడారి రాములు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని గత ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల కనీస వేతనం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఇప్పుడు ఆ హామీని నెరవేర్చాలని కోరారు. అలాగే సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని, మధ్యాహ్న భోజన పథకానికి నిత్యవసర వస్తువులు, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, గతంలో పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని, ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని, గుర్తింపు కార్డులు అందించాలని అలాగే 11 నెలలకు కాకుండా 12 నెలలు జీతాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ,మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు

కరువు జాబితాలో వేములవాడ రూరల్‌కు అన్యాయం!

కరువు మండలంగా ప్రకటించాలి.. లేదంటే బీజేపీ సమరశంఖం
వేములవాడ రూరల్ ప్రభాత వార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో వేములవాడ రూరల్ మండలానికి చోటు కల్పించకపోవడాన్ని నిరసిస్తూ బీజేపీ మండలాధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ.. వేములవాడ రూరల్ మండలంలో కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ, కరువు మండలాల జాబితాలో ఈ ప్రాంతాన్ని చేర్చకపోవడం రైతులకు అన్యాయం చేయడమేనని అన్నారు. అసలు ఏ ప్రాతిపదికన కరువు మండలాలను ప్రకటించారు? ఏ విధానాన్ని అనుసరించి అధికారులు నివేదికలు రూపొందించారు? అనే విషయాలను రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న కరువు పరిస్థితులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని, వేములవాడ రూరల్ మండలాన్ని తక్షణమే కరువు మండలాల జాబితాలో చేర్చాలని కోరారు. రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.వేములవాడ రూరల్ మండలాన్ని కరువు జాబితాలో చేర్చకపోతే రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని బూరుగుపల్లి పరమేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, మండల ఉపాధ్యక్షుడు లింగంపల్లి కుంటయ్య, ఉప సర్పంచ్ గుంటి వంశీకృష్ణ, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు నల్ల వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షులు సాగర్ల నరేష్, సార నర్సయ్య, పెద్దపెల్లి మనోజ్, తీగల రంజిత్, సీనియర్ నాయకులు గోపు రమేష్, పంచరపుల మహేష్, చింతకుంట గౌతమ్, సుంకరి వంశీకృష్ణ, సుంకరి రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

వ్యవసాయ అధికారుల సూచన
బోయిన్ పల్లి ప్రభాత వార్త



ఎల్‌నినో ప్రభావాల కారణంగా వర్షపాతంలో మార్పులు, వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండి, వ్యవసాయ శాఖ సూచించిన పంట యాజమాన్య పద్ధతులను పాటించాలని అధికారులు సూచించారు. దుండ్రపల్లి గ్రామంలో నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో భాగంగా వాతావరణ మార్పుల నేపథ్యంలో పంటలను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య, మండల ప్రత్యేక అధికారి శరత్ బాబు, తహసీల్దార్ షరీఫొద్దీన్, ఎంపీడీఓ శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి ప్రణీత, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మ ణ్, ఇరిగేషన్ ఏఈ, విద్యుత్ శాఖ ఏఈ తదితరులు రైతులకు పలు సూచనలు చేశారు.వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయ రంగంపై పడే ప్రతికూల ప్రభావాలను తగ్గించేందుకు రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు. వ్యవసాయ శాఖతో పాటు రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, నీటిపారుదల, విద్యుత్ శాఖల సమన్వయంతో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

చందుర్తి మండల కేంద్రంలో డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి



చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ బస్టాండ్ నుండి రామన్నపేట గ్రామానికి వెళ్లే అమరవీరుల స్తూపం వరకు సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ నిర్మించాలని ప్రముఖ ఎన్నారై మోతె రాములు ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ బస్ స్టాండ్ . ప్రభుత్వాసుపత్రి. బ్యాంకుల ముందు డ్రైనేజీ లేకపోవడంతో మురికి నీరు రోడ్ల పైన ప్రవహించడంతో దోమల బెడదతో పలువురు విష జ్వరాలకు గురవుతున్నారని ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే డ్రైనేజీ నిర్మాణం తో పాటు సిసి రోడ్డు నిర్మించాలని వినతి పత్రంలో మోతె రాములు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై మోతే బాబు. మోతె వెంకటేష్. చిలుక భూమేష్ తదితరులు ఉన్నారు.

వార్డు సభ్యుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటం

వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్
బోయిన్ పల్లి ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వార్డు సభ్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో నూతన కమిటీలు వేస్తున్నామని ప్రతి ఒక్క వార్డు సభ్యులు కదిలి రావాలని కోరారు. వార్డు సభ్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో అనేక పోరాటాలు చేస్తున్నామని పేర్కొన్నారు. వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యం వార్డు సభ్యులకు 5 వేల వేతనం ఇవ్వాలని హెల్త్ కార్డులు, ఇన్సూ రెన్స్ పాలసీ ప్రకటించాలని శిలా పలకాల లో పేర్లు పెట్టాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం జరుగు తుంది ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

చందుర్తి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

చందుర్తి, అక్టోబరు 28: ప్రభాతవార్త



మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి చందుర్తి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని చందుర్తి మండల బిజెపి నాయకులు మండల కేంద్రంలోని కోరుట్ల వేములవాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కరువు ప్రభావాన్ని ఎదుర్కొంటున్న అర్హత కలిగిన మండలాలను కరువు ప్రభావిత మండలాల జాబితాలో చేర్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు ప్రభావిత మండలాల జాబితాలో జిల్లాకు చెందిన కేవలం రెండు మండలాలను మాత్రమే చేర్చారన్నారు. జిల్లాలోని మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, వర్షాభావం, సాగునీటి కొరత, భూగర్భ జలమట్టాలు తగ్గిపోవడం వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండలాల వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, అర్హత కలిగిన మండలాలకు న్యాయం చేయాలన్నారు.పంటల దిగుబడులు దెబ్బతినడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మార్త సత్తయ్య. సిరికొండ శ్రీనివాస్, మొకిలే విజేందర్, పెరిక గంగరాజు, మర్రి రాజు, సిరికొండ తిరుపతి, హనుమయ్య చారి, రాజశేఖర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

మాదిగల రాజకీయ ఎదుగుదలకు ఐక్యతే పునాది

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అసంపల్లి శ్రీనివాస్ (వాసు)
రానున్న ఎన్నికల్లో మాదిగ అభ్యర్థులకు అండగా నిలవాలి
ఖమ్మంపల్లిలో మాదిగ యువశక్తి సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త:

మాదిగ సామాజిక వర్గం రాజకీయంగా బలోపేతం కావాలంటే అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అసంపల్లి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లిలో బుధవారం మాదిగ యువశక్తి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అసంపల్లి శ్రీనివాస్ (వాసు) మాట్లాడుతూ మాదిగలు తమ హక్కులను సాధించుకోవడానికి సంఘటిత శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మాదిగ అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ వారి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రాజకీయ రంగంలో తగిన ప్రాతినిధ్యం సాధించేందుకు సామాజిక ఐక్యత కీలకమని స్పష్టం చేశారు.మాదిగ యువత తమ హక్కులపై అవగాహన పెంచుకుని, సమాజ అభ్యున్నతికి చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా ఒకే



లక్ష్యంతో పనిచేస్తేనే రాజకీయంగా ముందడుగు వేయగలమని అన్నారు. యువత సంఘటితమై సామాజిక సమస్యలపై స్పందిస్తూ, తమ వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదిగ యువతలో ఐక్యతను పెంపొందించడం, రాజకీయ చైతన్యాన్ని విస్తరించడం, హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పనిచేయడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.అక్కపాక సంపత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మంతిని కుమార్, మాట్ల రవి, మెంత్రి నర్సయ్య, తాండ్ర రాజేష్, ఏకు సమ్మయ్య, అక్కపాక స్వామి, అక్కపాక సతీష్, అక్కపాక బానేష్, మంతిని కుమారస్వామి, బూడిద సతీష్, ఏట సంపత్, బూడిద శేఖర్, మంతిని రఘు తదితరులు పాల్గొన్నారు.

మంథనిలో నవంబర్ 1న గణపతి సచ్చిదానంద స్వామీజీ పాదపూజ మహోత్సవం

హాజరుకానున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త

:మంథని పట్టణంలో అవధూత దత్త పీఠాధిపతి పరమపూజ్య గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య సన్నిధిలో పాదపూజ మహోత్సవాన్ని నవంబర్ 1న నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు హాజరుకానున్నారు. ధన్వాడ, మంథని ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక ఆకాంక్షలకు అనుగుణంగా నిర్వహిస్తున్న ఈ మహోత్సవంలో భక్తులు పాల్గొని స్వామీజీ ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని, భక్తి మార్గాన్ని ప్రజలకు చేరువ చేయడంతో పాటు సమాజంలో శాంతి, సంతోషం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.



నవంబర్ 1న ఆదివారం ఉదయం 10 గంటలకు ధన్వాడలో కార్యక్రమం ప్రారంభమై, మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగనుంది. మంథని మున్సిపాలిటీ పరిధిలోని శివకిరణ్ గార్డెన్స్‌లో ఈ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. అవధూత దత్త గణపతి సచ్చిదానంద స్వామీజీ ప్రత్యేక హెలికాప్టర్లో మంథనికి రానున్న నేపథ్యంలో హెలీ ప్యాడ్ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా మంథని పట్టణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి మహిళలతో సామూహిక పారాయణాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పట్టణంలోని ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో రావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

డిజిటల్ మోసాల పట్ల ఖాతాదారులు జాగ్రత్తగా ఉండాలి

ముత్తారం కేడీసీసీ బ్యాంకు మేనేజర్ విష్ణు భక్తుల ప్రసాద్
సూచలక్కారంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త:

ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో ఖాతాదారులు వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను గోప్యంగా ఉంచుకోవాలని ముత్తారం కేడీసీసీ బ్యాంకు మేనేజర్ విష్ణు భక్తుల ప్రసాద్ సూచించారు. ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో సర్పంచ్ అత్తే చంద్రమోళితో కలిసి కేడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లను ఇతరులకు వెల్లడించవద్దని తెలిపారు. బ్యాంకుల ద్వారా అందించే వివిధ పథకాలపై



అవగాహన పెంచుకొని ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న దీర్ఘకాలిక రుణాలను గడువులోగా చెల్లించాలని, రైతులు పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, బ్యాంకు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రానున్న రోజుల్లో ఎలినినో కరువు పరిస్థితుల్లో ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు

మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్‌మండల సమీక్ష సమావేశంలో
సర్పంచుల సమస్యల వెల్లువ

రామగిరి ప్రభాతవార్త

రనున్న రోజుల్లో ఎలినినో కరువు పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా గ్రామాలలో ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు మండల ప్రత్యేక అధికారి కే, శ్రీనాథ్ అన్నారు.సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో మండల ప్రత్యేక అధికారి కె.శ్రీనాథ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన రామగిరి మండల సమీక్ష సమావేశంలో సర్పంచులు గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వేసవిలో సుందిళ్ల గ్రామంలో పినీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల యూనిఫారాల కుట్టులో నాణ్యత పాటించాలని సుందిళ్ల సర్పంచ్ ముసుకల నరేందర్ రెడ్డి కోరారు. సింగరేణి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు సమావేశాలకు హాజరుకావాలని లద్నాపూర్, పన్నూరు సర్పంచులు చిందం మహేష్



కోరారు. పశువైద్యులు గ్రామాలను సందర్శించి పశువుల సమస్యలను పరిష్కరించాలని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ విజ్ఞప్తి చేశారు. ముస్త్యాల సర్పంచ్ మహేందర్,చందనాపూర్ సర్పంచ్ కొండ మంజుల, బేగంపేట సర్పంచ్ మంథని చంటి,లొంక కేసారం సర్పంచ్ వీరగోని రమాదేవి, గ్రామలలో పేరుకపోయిన సమస్యలను పరిష్కరించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు.ఈసమావేశంలో ఎంపీడీఓ బి.శైలజారాణి,ఎంపీఓ ఎం.సమ్మిరెడ్డి, వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఉద్యానవన అధికారి ఎ.జ్యోతి,కె.శ్రీనివాస్,వై.శ్రుతిజ,బి.భరత్, కె.మహేందర్‌రెడ్డి, పి.సాయికృష్ణ, బి.సుబ్బిరామిరెడ్డి ,డి.పద్మ ,కె.మహేష్‌బాబు ,ఎం.నర్సయ్య , ఎం.ఇంద్ర,సి .సింధూరి,డి.కిరణ్‌కుమార్,జి.సంతోష్,ఎం.వరలక్ష్మి,వి.మోనిక, పి.శ్రీనివాస్, ఎన్.రేఖ, పంచాయతీ కార్యదర్శులు,వివిధశాఖలఅధికారులు,పాల్గొన్నారు.

గంజాయి విక్రయాలను అరికట్టాలి.. గ్రామాల్లో భద్రత కల్పించాలి

బి ఆర్ ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి
మత్తులో యువత ఘర్షణలు.. అధికారుల తీరుపై అసంతృప్తి

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలో గంజాయి వంటి మత్తు పదార్థాల నియంత్రణలో అధికారులు నిరక్ష్యం వహిస్తున్నారని బి ఆర్ ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి విమర్శించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువత గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ ఘర్షణలకు దిగుతున్నారని అన్నారు. గంజాయి విచ్చలవిడిగా విక్రయిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మండలంలో చోటుచేసుకున్న పలు దొంగతనాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన స్పందన లేదని తెలిపారు. ఇటీవల ఓ గ్రామంలో మత్తులో యువకులు పరస్పరం దాడి చేసుకున్న ఘటనతో స్థానికులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. యువతను మత్తు పదార్థాల బారినుంచి కాపాడటంతో పాటు గ్రామాల్లో భద్రతను పెంచేందుకు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.



ఆరెంద స్కూల్లో ఈ వెస్ట్ కలెక్షన్ డ్రైవ్

మంథని రూరల్ ప్రభాతవార్త:



మండలంలోని ఆరెంద జిల్లా పరిషత్తు పాఠశాలలో బుధవారం ఈ వ్యర్థాల సమీకరణ నిర్వహించారు.పిల్లలందరూ చురుకుగా వారి వారి ఇళ్ళలో పాడైన పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకువచ్చి ఈ వస్తువులన్నీ పిల్లలు ఉపాధ్యాయుల సమక్షంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ నరసింహారావు ప్రసంగిస్తూ పనికిరాని వస్తువు అంటూ ఏదీ ఉండదుపిల్లలందరూ వారి ఇండ్లలో వారి చుట్టుపక్క ఇళ్లలో ప్రతి వస్తువులు జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు.పాడైన పనికిరాని వస్తువులు ఎక్కడపడితే అక్కడ పడే వేయకుండా జాగ్రత్తగా పాఠశాల లోని ఈ వేస్టేజ్ బాక్స్ లోవేయాలని తెలిపారు పాడైన పనికిరానిఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా వెలువడే సీసం, పాదరసం వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నయని ఇవి మానవ నాడి వ్యవస్థ మూత్రపిండాలు మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు.కావున పిల్లలందరూ తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో సీఆర్పీ మల్లన్న, సువార్త, మమత, పద్మజ గియాజుద్దీన్, శ్రీలత, శ్రీవాణి , సహిందర్ రాజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం మల్లెపల్లి గ్రామంలో మంథని పెట్రోల్ బంక్ వద్ద యాక్సిడెంట్ లో మరణించిన చింతల నవీన్ గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ తల్లి రాంబాయ్ ,ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం రాత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతులచిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనిని పర్యవేక్షించిన సర్పంచ్

మంథని రూరల్ ప్రభాతవార్త:



మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనుల పర్యవేక్షణతో పాటు ఉపాధి కూలీలకు కావలసిన సౌకర్యాలను ఆమె పరిశీలించారు. ఉపాధి హామీ గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు.

నిరుపయోగంగా ధర్మకాంట.. ప్రైవేట్ కాంటాలే దిక్కు!

ఏడేళ్ల క్రితం లక్షల రూపాయలతో ఏర్పాటు.. నాలుగేళ్లుగా వినియోగానికి దూరం

స్టాంపింగ్ కోసం పంపించాం.. నాలుగైదు రోజుల్లో ప్రారంభిస్తాం: మార్కెట్ కార్యదర్శి

గొల్లపల్లి, ప్రభాతవార్త



:రైతులు, వ్యాపారుల అవసరాలు తీర్చడంతో పాటు మార్కెట్ యార్డుకు అదనపు ఆదాయం సమకూర్చే ఉద్దేశంతో లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ధర్మకాంటా నిరుపయోగంగా మారింది. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఈ కాంటా పనిచేయకపోవడంతో ధాన్యం తూకం కోసం ప్రైవేట్ కాంటాలను ఆశ్రయించాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జగిత్యాల–ధర్మారం ప్రధాన రహదారిపై గొల్లపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయ ఆవరణలో సుమారు ఏడేళ్ల క్రితం ధర్మకాంటాను ఏర్పాటు చేశారు. ప్రారంభంలో కొద్దిరోజుల పాటు వినియోగంలో ఉన్నప్పటికీ, గత మూడు, నాలుగేళ్లుగా అది పనిచేయడం లేదని రైతులు చెబుతున్నారు. దీంతో ధాన్యం తూకం కోసం ప్రైవేట్ కాంటాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది

.ప్రైవేట్ కాంటాలనే ఆశ్రయిస్తున్న రైతులు

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు పచ్చి ధాన్యాన్ని నేరుగా వ్యాపారులకు, రైస్ మిల్లులకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో ధాన్యం తూకం వేయడానికి ప్రైవేట్ ధర్మకాంటాలపై ఆధారపడాల్సి వస్తోంది. రైతులకు స్థానికంగానే తూకం సదుపాయం కల్పించడంతో పాటు మార్కెట్ యార్డుకు ఆదాయం సమకూర్చాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ధర్మకాంటా నిరుపయోగంగా ఉండటంపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ధర్మకాంటాను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు

.స్టాంపింగ్ కోసం పంపించాం

ధర్మకాంటా వినియోగంలోకి రాకపోవడంపై మార్కెట్ కార్యదర్శి ప్రకాష్‌ను వివరణ కోరగా, తూనికలు, కొలతల శాఖ ద్వారా స్టాంపింగ్ చేయించేందుకు పంపించామని తెలిపారు. మరో నాలుగైదు రోజుల్లో ధర్మకాంటాను తిరిగి ప్రారంభిస్తామన్నారు.అధికారులు ప్రకటించిన గడువులోగా ధర్మకాంటాను అందుబాటులోకి తీసుకువస్తారా? లేక రైతులు మరికొంతకాలం ప్రైవేట్ కాంటాలనే ఆశ్రయించాల్సి వస్తుందా? అనేది వేచి చూడాలి.

కాళేశ్వరాన్ని పునరుద్ధరించండి.. రైతాంగాన్ని ఆదుకోండి

మేడిగడ్డలో నీళ్లున్నా ఎత్తిపోయడం లేదు.. ప్రభుత్వంపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఫైర్

కొత్త ప్రాజెక్టుల పేరుతో కాలయాపన.. పంప్‌హౌస్‌లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని డిమాండ్

పెగడపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణలో రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులతో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనా విధానం వల్లే రాష్ట్రంలో సాగునీటి సమస్యలు తలెత్తాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును పునరుద్ధరించి, మేడిగడ్డ పంప్‌హౌస్‌లను ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో కేవలం మూడున్నరేళ్లలోనే భారీ ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఈశ్వర్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆరేడేళ్లపాటు రాష్ట్ర రైతులకు సాగునీరు అందిందని పేర్కొన్నారు. ఏడాది పొడవునా రాష్ట్రంలోని మెజారిటీ ప్రాంతాలకు నీరందించాలనే లక్ష్యంతో ప్రాజెక్టును నిర్మించినట్లు వివరించారు.కాళేశ్వరం ప్రాజెక్టులో సమస్యలు తలెత్తితే చిన్నచిన్న మరమ్మతులు చేపట్టి పునరుద్ధరించాల్సిన ప్రభుత్వం, ఆ దిశగా చర్యలు తీసుకోకుండా మూడేళ్లుగా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. దీంతో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, పంటలు సాగు చేయలేని దుస్థితి ఏర్పడుతోందని విమర్శించారు.తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు కొత్త ప్రాజెక్టు నిర్మించి గ్రావిటీ ద్వారా నీటిని తీసుకువస్తామని ప్రభుత్వం చెబుతోందని ఈశ్వర్ అన్నారు. గతంలో నిపుణులతో చర్చించినప్పుడు 148 మీటర్ల స్థాయిలో 160 టీఎంసీల నీరు అందుబాటులో ఉండదని, ఆ ప్రతిపాదన ప్రయోజనకరంగా ఉండదని తేల్చినట్లు గుర్తుచేశారు. అందుకే గోదావరి, ప్రాణహిత నదులు కలిసే ప్రాంతానికి సమీపంలోని మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించినట్లు తెలిపారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చలు సఫలమయ్యాయని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, కొత్త ప్రాజెక్టు నిర్మాణానికి వాస్తవంగా ఎక్కడా అంగీకారం కుదరలేదని ఆయన ఆరోపించారు.మేడిగడ్డ వద్ద ప్రస్తుతం 20 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉందని, అయినప్పటికీ ప్రభుత్వం నీటిని ఎత్తిపోయడానికి ముందుకు రావడం లేదని విమర్శించారు. మేడిగడ్డ పంప్‌హౌస్‌లను ప్రారంభిస్తే రిజర్వాయర్లు, చెరువులను నింపి సాగునీటి అవసరాలను తీర్చవచ్చని, కరువు పరిస్థితులను ఎదుర్కొని రైతులను ఆదుకోవచ్చని పేర్కొన్నారు. రాజకీయ కారణాలతో ప్రాజెక్టును నిరక్ష్యం చేయకుండా తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టి, రైతులకు సాగునీరు అందించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, పార్టీ మండల అధ్యక్షులు లోకమల్లారెడ్డి, నాయకులు ఇరుగురాల ఆనందం, భాస్కర్ రెడ్డి, కాసెట్టి వీరేశం, ఉప్పులంచ లక్ష్మణ్, మడిగల తిరుపతి, రాజు ఆంజనేయులు, పలుమారు విజయ్ యాదవ్, నాగుల రాజశేఖర్ గౌడ్, ఏడు మేకల పద్మ, రాజమల్లు, భోగ లక్ష్మీనారాయణ, కామాద్రి అరుణ్, దావుల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని గుంజపడుగు, వెనుగుమట్ల, మల్లన్నపేట గ్రామాలకు చెందిన పలువురు ఇటీవల అనారోగ్యం, ఇతర కారణాలతో మృతి చెందగా, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.గుంజపడుగు గ్రామానికి చెందిన మారం పద్మ, మల్లన్నపేటకు చెందిన నమిలికొండ లక్ష్మయ్య, వెనుగుమట్ల గ్రామానికి చెందిన పోతంశెట్టి వజ్రమ్మ, గుడ్ల గంగవ్వ, కేతవేణి గాయత్రి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.అనంతరం గోవిందపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ముస్కు మల్లారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కొప్పుల ఈశ్వర్ ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్, మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, మాజీ వైస్ ఎంపీపీలు ఆవుల సత్యం, ఎల్లాల నారాయణరెడ్డి, ఫాక్స్ చైర్మన్ గందె వెంకట మాధవరావు, సర్పంచులు నవ్వ అంజన్న, గోలి గంగరెడ్డి, సల్లూరు శోభన్ గౌడ్, సిద్ధంకి లక్ష్మీ మల్లారెడ్డి, నాయకులు కనుకుట్ల లింగారెడ్డి, బలభక్తుల కిషన్, కచ్చు కొమురయ్య, ఎల్లాల రవీందర్‌రెడ్డి, సురిగినేని కమలాకర్‌రావు, ఆవారి చందు, కోమల్ల జలేందర్, మారంపల్లి బాబు, భీమ సత్తయ్య, అశోక్, స్వామి, లక్ష్మీరాజం, సత్తయ్య, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.



నృసింహుడు హుండీ ఆదాయం రూ.59.97 లక్షలు



ధర్మపురి, ప్రభాతవార్త

:ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించగా రూ.59,97,771 సమకూరింది. జూన్ 23 నుంచి అక్టోబర్ 28 వరకు 127 రోజుల వ్యవధిలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ఈ ఆదాయం లభించింది అలాగే 42 గ్రాముల మిశ్రమ బంగారం, 3 కిలోల 400గ్రాములమిశ్రమ వెండి,40విదేశీ నోట్లు లభించాయి.ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన ఇట్టి లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయశాఖ సహాయ కమిషనర్ నాయిని సత్యనారాయణ, దేవస్థాన ఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ శ్రీనివాస్,అధికారులు, వివిధ సేవా బృందాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురిలోని మాతా–శిశు ఆసుపత్రిని వెంటనే ప్రారంభించి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో, ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ మాట్లాడుతూ, ఆసుపత్రి అందుబాటులోకి వస్తే గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థిక ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్యం పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఆసుపత్రిని అవసరమైన వైద్యులు, సిబ్బంది, మందులు, పరికరాలతో పూర్తిస్థాయిలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ప్రజల ఆరోగ్య హక్కుల కోసం తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిల్లి శ్రీనివాస్, ఓరుగంటి చంద్రశేఖర్, గంద్ర ప్రసాద్, జీవన్ రావు, కస్తూరి సత్యం, మంచే రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

గొల్లపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు, గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజారావు ఆధ్వర్యంలో బుధవారం ఇస్రాజ్‌పల్లి, రాపల్లి గ్రామాల ప్రజల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వెనుగుమట్ల గ్రామం లో ఏర్పాటు చేశారు. కరీంనగర్‌లోని రేకుర్తి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరానికి రెండు గ్రామాల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.శిబిరంలో వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, శస్త్రచికిత్సలు అవసరమైన 32 మందిని గుర్తించి ఆపరేషన్ నిమిత్తం వారిని ఉచిత బస్సు సౌకర్యం ద్వారా కరీంనగర్‌లోని రేకుర్తి ఆసుపత్రికి తరలించారు. పేదలు, వృద్ధులకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంపై రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాపల్లి గ్రామ సర్పంచ్ బుర్ర సుధారాణి, భూమయ్య గౌడ్, ఇస్రాజ్‌పల్లి మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, కవిత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం..

విద్యార్థులకు అవగాహన కల్పించాలిమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నషా ముక్త్ భారత్ పోస్టర్ ఆవిష్కరణ



పెద్దపల్లి, ప్రభాతవార్త: మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా కమిటీ నిర్వహించిన నషా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం జరుగుతుందని, మాదకద్రవ్యాల వల్ల యువత ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతింటాయని, వాటికి దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని మంత్రి సూచించారు. యువత దేశ భవిష్యత్తుకు పునాదని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే కాంగ్రెస్‌లో చేరికలు

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.. సబ్బితం గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరిక



పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే కాంగ్రెస్‌లో చేరుతున్నారని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన బీఆరఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సర్పంచ్ చుంచు సదయ్య, మాజీ ఉపసర్పంచులు మదాసి శ్రీనివాస్, చుంచు చిన్న పెద్దులు, వార్డు సభ్యులు పులిపాక మనోజ రాజయ్య, ఇండ్ల నాగతేజశ్విని రమేష్, గుమ్మడి రాజేంద్ర ప్రసాద్, ఆకుల సతీష్ కుమార్, మాజీ వార్డు సభ్యుడు చెప్పాల రాజేశం, కాపు సంఘం అధ్యక్షుడు పేరుక పోచాలు, చుంచు సారయ్య, చుంచు సంపత్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు, నాయకులు బీ ఆర్ ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. వారందరికీ ప్రభుత్వ విప్ విజయరమణ రావు కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సబ్బితం గ్రామ సర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, సింగిల్ విండో చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు, ప్రజాప్రతినిధులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరికి మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఇద్దరు రోగులకు విజయవంతంగా టోటల్ నీ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ పర్యవేక్షణలో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్‌లో ఈ చికిత్సలు చేపట్టారు. తీవ్రమైన మోకాళ్ల నొప్పులతో నడవలేక ఇబ్బందులు పడుతున్న రోగులకు ఈ శస్త్రచికిత్సలు ఉపశమనం కలిగించనున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక వ్యయంతో కూడిన ఈ చికిత్స ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి రావడం పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనకరంగా మారింది. ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ కుమార్ బృందం, అనస్థీషియా విభాగం డాక్టర్ చంద్రశేఖర్ బృందం, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సమన్వయంతో శస్త్రచికిత్సలను విజయవంతం చేశారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఆసుపత్రిలో మెరుగైన మోలిక వసతులు, ఆధునిక వైద్య పరికరాలు, నిపుణుల సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ శ్రీధర్ తెలిపారు. మోకాళ్ల నొప్పులు, కీళ్ల సమస్యలతో బాధపడేవారు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థిక భారం పడకుండా ఇక్కడి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతం శస్త్రచికిత్సలు చేయించుకున్న ఇద్దరు రోగులు వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నారు.



విద్య, ఉద్యోగాల్లో ఏజెన్సీ ఎస్సీలకు సమాన అవకాశాలు కల్పించాలి

కార్మిక శాఖ మంత్రి వివేక్‌కు జేఏసీ నాయకుల వినతిపత్రం

స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యంతోపాటు రిజర్వేషన్ల పెంపునకు విజ్ఞప్తి

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఎస్సీ వర్గాలకు రాజకీయ రంగంలో తగిన ప్రాతినిధ్యం కల్పించి, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో సమాన హక్కులు అందించాలని ఏజెన్సీ షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జేఏసీ నాయకులు కోరారు. బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో ఎస్సీలకు తగిన ప్రాతినిధ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లను 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ దుర్గం నగేష్, విశ్రాంత జీఎం శనగ వెంకటేశ్వర్లు, తంబళ్ల చిట్టిబాబు, దామల్ల సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ ఆదేశం

జిల్లాల అదనపు కలెక్టర్లతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: భూభారతి దరఖాస్తులు, రీసర్వే, జీఓ 59, జీఓ 76కు సంబంధించిన పెండింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల రెవెన్యూ అదనపు కలెక్టర్లతో భూభారతి పెండింగ్ అంశాలు, హైకోర్టు కేసులు, రీసర్వే ప్రోగ్రామ్, జీఓ 59, జీఓ 76 కింద పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ భూభారతికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని స్పష్టం చేశారు. హైకోర్టు పరిధిలో ఉన్న భూ సంబంధిత కేసుల పరిష్కార ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రీసర్వే పనులను వేగవంతం చేసేందుకు ప్రతి మండలానికి 2 సర్వే బృందాలను కేటాయించి, నిర్దేశిత ప్రణాళిక ప్రకారం సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీఓ 59, జీఓ 76కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు, ఇతర అంశాలను సమగ్రంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. పెండింగ్ పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ పరిపాలనాధికారి బి. ప్రకాష్, సెక్షన్ పర్యవేక్షకులు ధీరజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయిలో చొప్పదండి గుర్తింపు తేవాలి

జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక సహాయం అందజేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణానికి చెందిన వెంగళదాసు సాయి హాసిని రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికైన సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు. జాతీయ పోటీలలో పాల్గొనేందుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సాయి హాసినికి అందించారు. చొప్పదండి కిచెన్ సాయి హాసిని ధర్మారం మండలం నంది మేడారంలోని రెసిడెన్షియల్ స్కూల్లో చదువుతుంది. రంగారెడ్డి జిల్లాలోనీ ఎడిఫై వరల్డ్ స్కూల్ లో నిర్వహించిన టాంగ్ టా రాష్ట్ర స్థాయి క్రీడల్లో అత్యంత ప్రతిభను కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికైంది. ఎంపికైన సాయి హాసిని జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సెంటర్ అందించారు. జాతీయ పోటీలలో కూడా అత్యున్నత ప్రతిభ కనబరిచి చొప్పదండికి మంచి పేరును తీసుకురావాల్సిందిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన సాయి చరణ్



గంగాధర, ప్రభాతవార్త: గంగాధర మండల కేంద్రానికి చెందిన యువ క్రికెటర్ పుటుకం సాయి చరణ్ రాష్ట్ర స్థాయి అండర్19 క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల కరీంనగంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన అండర్19 క్రికెట్ ఎంపిక పోటీల్లో సాయి చరణ్ అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ నెల 31వ తేదీ నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు మహబూబ్‌నగర్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో సాయి చరణ్ కరీంనగర్ జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా క్రికెట్ కోచ్ గంట విజయ్, పుటుకం రవీంద్రనాథ్ ఠాగూర్, వివేక్, లవకుమార్, ఉప్పి, ప్రణయ్, శ్రీకాంత్‌తో పాటు పలువురు క్రీడాకారులు, నాయకులు సాయి చరణ్‌ను అభినందించారు.

రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు సెయింట్ క్లేర్ విద్యార్థుల ఎంపిక

ఎన్టీపీసీ, ప్రభాతవార్త: ఎన్టీపీసీ పీటీఎస్ లో ఎన్టీపీసీ సౌజన్యంతో రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కేటింగ్ పోటీల్లో సెయింట్ క్లేర్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. తమ ప్రతిభతో పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన ఆయుష్, శాన్వికారెడ్డి, శర్వరం కౌశిక్, బి. రుద్ర, బి. లక్ష్మి వైష్ణవ్, ల. వేదాంశి ప్రతిభ కనబరిచి పతకాలను కైవసం చేసుకున్నారు. వీరు సాధించిన విజయాల ఆధారంగా వచ్చే నెల నవంబర్ 12, 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యారు.విద్యార్థుల విజయంపై సెయింట్ క్లైర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. డొమినిక్, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను అభినందిస్తూ, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో రాణించి మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.



మానకొండూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

కరీంనగర్‌వరంగల్ ప్రధాన రహదారిపై బీజేపీ ధర్నా.

.మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండలాన్ని కరువు మండలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై మండల బిజెపి నాయకులు ధర్నా చేపట్టారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కొండ్ర సుమలత కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఫిలిం బోర్డు సభ్యుడు రాపాక ప్రవీణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో మానకొండూరు మండలాన్ని చేర్చకపోవడం తీవ్ర అన్యాయంగా పరిగణించారు. మానకొండూరు మండలంలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయిందని, గతం కంటే ఖరీఫ్ సీజన్ వ్యవసాయం పూర్తిగా తగ్గిందని రైతులు ఇబ్బందులకు గురవుతున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఇకనైనా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ తీసుకొని మానకొండూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రధాన రహదారిపై ధర్నా చేపడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రావుల శంకర చారి, మియాపురం లక్ష్మణ చారి, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, శీలం కుమార్ యాదవ్, మండల నాయకులు సొన్నకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, మార్కొండ రమేష్ పటేల్, మాచర్ల కోటేశ్వర్, గాడిచర్ల భూమయ్య, నందగిరి బలరాం, ఉపాధ్యక్షులు మీసా రమణయ్య ఎదులాపురం అశ్విన్ తేజ, యువ మోర్చా మండల అధ్యక్షులు కొండ్ర వరప్రసాద్, తాడూరి కిరణ్ రెడ్డి, ఆరేపల్లి సునంద్, కాల్వ సాయి, నల్లగొండ వినయ్, ఆదిమూలం శ్రీకాంత్,నెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలం గా ప్రకటించక పోవడం సిగ్గు చేటు

బీజేపీ పార్టీ ధర్నా, రాస్తారోకో నిరసన

చిగురుమామిడి, ప్రభాత వార్త



:రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం 365 కరువు మండలాలుగా ప్రకటించగా అందులో మన చిగురుమామిడి మండలం లేకపోవడం బాధాకరం, సిగ్గు చేటని బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ అన్నారు. ఇందుకు గాను నిరసనగా బుధవారం స్థానిక చిగురుమామిడి బస్టాండ్ వద్ద బీజేపీ నాయకులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఇప్పటికే రైతాంగం వర్షాలు పడక ఇబ్బందులు పడుతూ వేసిన పంటలు ప్రభుత్వం సరైన విద్యుత్ ఇవ్వకపోవడం వలన పంటలు ఎండిపోవడం స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ కు కనబడడం లేదా అని ప్రశ్నించారు. కరువు మండలాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నపటికీ రాష్ట్ర ప్రభుత్వం అనేక మండలాలను గుర్తించడం లో విఫలమైందని ఎలినో ప్రభావం ఎక్కువ ఉంటుందని వచ్చే యసంగి పంటలు వేయవద్దని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తున్నారు. ఇప్పటికే పంటలు సరిగా పండక నష్ట పోతున్న చిగురుమామిడి రైతులకు యాసంగి పంటలు వేయటానికి ఇబ్బందిగా ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చిగురుమామిడి మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో వలన రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచి పోవడం, ట్రాఫిక్ స్తంభించడం తో పోలీసులు రంగ ప్రవేశం చేసి ధర్నా విరమింప జేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అచ్చ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శులు గునుకుల మధుసూదన్ రెడ్డి, బుద్దరి మహేందర్, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కంది శంకర్, బీజేవైఎం జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ కాసాని సతీష్, మండల ఉపాధ్యక్షులు గందె చిరంజీవి, పెసరి హరీష్ కార్యదర్శులు తులాయిల వెంకటేష్, కోమటి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు పడాల శ్రీనివాస్, విశ్వకర్మ సెల్ కన్వీనర్ గొల్లపెల్లి సదాచారి, నరేందర్ రెడ్డి బూత్ అధ్యక్షులు శ్యామకూర శేఖర్ రెడ్డి బొమ్మగాని మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్‌డిపిఎస్ కేసులపై విస్తృత సమీక్ష

హాజరైన నార్కోటిక్స్ బ్యూరో (ఈగిల్ టీమ్) ఎస్పీ గిరిధర్, సీపీ గౌష్ ఆలం

డ్రగ్ పెడ్లర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలి: ఎస్పీ గిరిధర్

నిందితులకు బెయిల్, రెమిషన్ రాని విధంగా కఠిన చట్టాలు ప్రయోగించాలి

కళాశాలల్లో అవగాహన, డీఅడిక్షన్ కేంద్రాలపై నిఘా, వినియోగదారులకు కౌన్సిలింగ్

డ్రగ్ రహిత కమిషనరేట్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం: సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త



:కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ కేసులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నుండి విచ్చేసిన తెలంగాణ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఈగిల్ టీమ్) ఎస్పీ గిరిధర్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో కమిషనరేట్ పోలీస్ అధికారులతో కలిసి పెండింగ్‌లో ఉన్న ఎన్‌డిపిఎస్ కేసుల పురోగతిపై సమగ్ర సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ, కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను పరిశీలించి, దర్యాప్తులో కేసులు పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం దర్యాప్తు అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు: డ్రగ్ పెడ్లర్లపై దృష్టి: గంజాయి సరఫరా చేసే ప్రధాన పెడ్లర్లపై నిరంతర నిఘా ఉంచాలని, వారి సరఫరా వ్యవస్థను పూర్తిగా ఛేదించాలని ఆదేశించారు. చట్టాలపై పూర్తి అవగాహన: దర్యాప్తు అధికారులు ఎన్‌డిపిఎస్ చట్టాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, సరైన ఆధారాలతో పకడ్బందీగా ఛార్జిషీట్లు దాఖలు చేయాలన్నారు. కఠిన చట్టాల ప్రయోగం: నిందితులకు సులభంగా బెయిల్ రాకుండా, భవిష్యత్తులో రెమిషన్ పొందే అవకాశంలేని కఠినమైనచట్టాలను ప్రయోగించాలని సూచించారు. న్యాయస్థానాల్లో నేరం రుజువు చేసి శిక్షల శాతం పెంచినప్పుడే గంజాయి నిర్మూలన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులకు అవగాహన: యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా కళాశాలలు, విద్యాసంస్థల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు. డీఅడిక్షన్ కేంద్రాలపై నిఘా: కమిషనరేట్ పరిధిలోని డీ అడిక్షన్ కేంద్రాలు, అందులోని వ్యక్తుల కదలికలపై పూర్తి స్థాయి నిఘా కొనసాగించాలని ఆదేశించారు.సమావేశంలో గంజాయి వినియోగదారులకు (కన్స్యూమర్లకు) ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు,ఎదురయ్యేఅనర్థాలనుసీపీ, ఎస్పీలు వివరించారు.కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, "కరీంనగర్ కమిషనరేట్‌ను మాదకద్రవ్య రహిత (డ్రగ్ ఫ్రీ) కమిషనరేట్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు. మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో కమిషనరేట్ ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, మాధవి, ఈగల్ ఏసీపీలు ఉపేందర్, సోమనాథ్, పుష్పన్ కుమార్, సీఐలు, ఎస్సైలు మరియు దర్యాప్తు అధికారులు పాల్గొన్నారు.

బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



జిల్లాలో అమలు చేస్తున్న గొర్రెలు మేకల బీమా పథకాన్ని కాపరులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డా.బి.గోపి సూచించారు. కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో ఆయనకు వినతిపత్రం సమర్పించగా, సానుకూలంగా స్పందించారు. సహకార యూనియన్ అభివృద్ధికి సహకారం అందించాలని వారు కోరారు. చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ మాట్లాడుతూ జిల్లా యూనియన్ నుండి బీమా పథకాన్ని జిల్లాలో పూర్తి స్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. జిల్లా యూనియన్ కు ఈడిని అపాయింట్ చేసినందుకు డైరెక్టర్ డా.గోపికి, అదనపు డైరెక్టర్ డా.సుబ్బారాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి వైస్ చైర్మన్ చిగుర్ల శ్రీనివాస్ కురుమ, డైరెక్టర్ కాల్వ సురేష్ యాదవ్, దుర్శేడ్ గ్రామ అధ్యక్షులు పొలగాని గట్టయ్య యాదవ్, పంబాల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి శ్రీనివాస్.

మానకొండూర్, ప్రభాతవార్త



: బిజెపి ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొగిలి శ్రీనివాస్ ను నియమిస్తూ,ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రమావత్ శ్రీనివాస్ నాయక్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మానకొండూరు మండలం ముంజంపల్లి గ్రామానికి చెందిన మొగిలి శ్రీనివాస్ గత కొంతకాలంగా బీజేపీ పార్టీ బలోపేతం కోసం చేస్తున్న సేవలను గుర్తించి బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మొగిలి శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు రామావత్ శ్రీనివాస్ నాయక్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు రంగు భాస్కరాచారి, రాపాక ప్రవీణ్, బిజెపి మానకొండూరు మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

దళారులకు ధాన్యం విక్రయించవద్దు..

మానకొండూర్ మార్కెట్ చైర్మన్ రేవెల్లి రాజలింగం

మానకొండూర్, ప్రభాతవార్త :



రైతులు ఆరుగాలం పాటు కష్టపడి పండించిన పంటను దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి రైతు మద్దతు ధర పొందాలని మానకొండూరు మార్కెట్ చైర్మన్ రేవెల్లి రాజలింగం అన్నారు. బుధవారం మానకొండూరు మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఎల్ ఎస్ సి ఎస్ మానకొండూర్ సంఘానికి టార్పాలిన్ కవర్లు 80, ఎలక్ట్రికల్ వేయింగ్ మిషన్ 4, మైచర్ మిషన్స్ 2, విత్తన పరిమాణం కొలిచే యంత్రాలు 3, పలు పరికరాలను మార్కెట్ చైర్మన్ రాజలింగం అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ వాతావరణం ఏర్పడిన మబ్బులు రావడంతో కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని ఆరబోసిన రైతుల కోసం టార్పాలిన్ కవర్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పలు సౌకర్యాలను ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు రాపాక రాజేశ్వర్, ముక్కెర సతీష్, మానకొండూర్ సొసైటీ ఇన్చార్జి సీఈవో స్వామి రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతిక నైపుణ్యాలతోనే ఉజ్వల భవిష్యత్తు.

కళాశాల వైస్ చైర్మన్ సాయి చైతన్య రెడ్డి

తిమ్మాపూర్, ప్రభాత వార్త



తిమ్మాపూర్: శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ, సివిల్ ఇంజనీరింగ్ విభాగాల ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఫేర్వెల్ వేడుకలు నిర్వహించారు. కళాశాల వైస్ చైర్మన్ సాయి చైతన్య రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సృజనాత్మక ఆలోచనలు, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శశికాంత్, ఈసీఈ హెచ్ఓడీ డాక్టర్ నరేష్ కుమార్, సివిల్ హెచ్ఓడీ శ్రీరామ్ చందు, పాలనాధికారి పారువెల్ల రామారావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉద్యోగ అవకాశాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. పుస్తక పఠనం, స్వీయ అభ్యాసం, నూతన ఆవిష్కరణలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, వివిధ విభాగాల అధిపతులు, మీడియా ఇన్‌చార్జి గొంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి ని కరువుజిల్లాగా డిక్లర్ చేయకపోవడానికి కారణం మంత్రి శ్రీధర్ బాబు

ఎండిన పొలంను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని రూరల్ ప్రభాతవార్త

:ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించిన ప్రభుత్వం పెద్దపల్లి జిల్లాను కరువు జిల్లాగా డిక్లర్ చేయకపోవడానికి కారణం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కారణమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మంథని మండలం మైదుపల్లి శివారులో ఓ రైతు ఎండిన వరి పొలాన్ని పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాను ఎందుకు కరువు జిల్లాగా ప్రకటించలేదో జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రైతులకు, ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కరెంటు రాక నీళ్లు లేక పంటలు సరిగ్గా పండకు రైతులు ఆగం అవుతుంటే మరోవైపు మంత్రి రైతుల గురించి నీచంగా మాట్లాడుతున్నాడని అన్నారు. ఇటీవల ముత్తారం మండలానికి చెందిన ఓ రైతు ఎండిన పొలాన్ని చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేయగా మరికొంత మంది రైతులు కరెంటు రావడం లేదని కరెంటు తీగలపై బట్టలు ఆరవేసి నిరసన తెలిపారని ఆయన గుర్తు చేశారు. పదేండ్లలో ఒక్క గుంట భూమి ఎండిపోయినట్లు నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరంతర కరెంటు, నీళ్లు ఇచ్చి ఒక్క గుంట ఎండిపోకుండా వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసి ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే నని అన్నారు. అంతేకాకుండా కరువు



జిల్లాగా ప్రకటిస్తే రైతులకు పరిహారం ఇవ్వాల్సి వస్తుందని, రైతులకు పరిహారం రాకుండా చేసినట్లు ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము పొలాల వెంట తిరిగి ఇక్కడే పుట్టి పెరిగినం కనుకనే రైతుల కష్టాలు తెలిసి వారి పక్షాన పోరాటం చేస్తున్నామని అన్నారు. ఎల్నినో వచ్చినా కాపాడే అవకాశం ఉన్నా ఆ దిశగా ఆలోచన చేయడం లేదని, ఈ విషయంపై ప్రశ్నిస్తే తిడుతున్నారని బదనాం చేస్తున్నారని అన్నారు. ఈనాడు కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉందని, నీళ్లు లేక పంట పొలాలు ఎండిపోయి రైతులు ఆగం అవుతున్నారని, ఈ క్రమంలో పెద్దపల్లి జిల్లాను కరువు జిల్లాగా ఎందుకు ప్రకటించలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో పది ఎకరాలు సాగు చేసిన పొలంలో రెండు ఎకరాలు ఎండిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న మంత్రి కి కర్రు కాల్చి వాత పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఇప్పటికైనా రైతులకు క్షమాపణలు చెప్పి కరువు జిల్లా గా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కరీంనగర్ జిల్లా మొత్తం కరువు జిల్లాగా ప్రకటించాలి

కరువు జాబితాలో కరీంనగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం

జిల్లా లోని అన్ని మండలాలను కరువు జాబితాలో చేర్చాలి

జిల్లా కలెక్టర్ కువినతిపత్రం సమర్పించిన బిజెపి నేతలు

కరీంనగర్,ప్రభాతవార్త

:రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు ప్రభావిత మండలాల జాబితాలో కరీంనగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని ,జిల్లాలోని అనేక మండలాల్లో కరువు పరిస్థితులు తాండవిస్తున్నప్పటికీ, వాటిని విస్మరించి కేవలం 3 మండలాలను మాత్రమే జాబితాలో చేర్చకపోవడం పట్ల బిజెపి శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం రోజున కరీంనగర్ జిల్లా లోని అన్ని మండలాలను కరువు జాబితాలో చేర్చాలని , మొత్తం కరీంనగర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బిజెపి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బాస సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జ , శ్రీనివాస్ రావు , కనుమల్ల గణపతి ,డివ్యూటీ మేయర్, రాష్ట్ర అధికార ప్రతినిధి వై సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డిలు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. సకాలంలో వర్షాలు కురవకపోవడం, కరెంట్ సరిగ్గా అందకపోవడం వల్ల జిల్లాలో పంట దిగుబడి పూర్తిగా దెబ్బతిన్నదని, భూగర్భ జలాలు ఎండిపోయాయని తెలిపారు. సాగు, తాగు నీటికి తీవ్ర కొరత ఏర్పడటంతో



రైతులు, సామాన్య ప్రజల ఆర్థిక స్థితిగతులు, జీవన ప్రమాణాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం సాధారణ వర్షపాతం గణాంకాల ఆధారంగా కాకుండా, మండలాల వారీగా నమోదైన వర్షపాతం, నేలలో తేమ, పంటల నష్టం, సాగునీటి లభ్యత, భూగర్భ జలాల స్థాయి, ఉపగ్రహ చిత్రాలు, వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి నివేదికలు రైతుల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని కరువు ప్రభావిత ప్రాంతాలను శాస్త్రీయంగా అంచనా వేయాలని డిమాండ్ చేశారు.అర్హత ఉన్న ప్రతి మండలాన్ని కరువు ప్రభావిత జాబితాలో చేర్చాలని, కరువు ప్రభావిత రైతులకు వర్తించే ఇన్పుట్ సబ్సిడీ, పంట రుణాల పునర్వ్యవస్థీకరణ, సాగునీరు, తాగునీరు, పశుగ్రాసం వంటి సహాయక చర్యల అమలుపై యుద్ధ ప్రాతిపదికన సమీక్ష నిర్వహించాలని కోరారు. రైతు సంక్షేమం, వ్యవసాయ పరిరక్షణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ జిల్లా రైతులకు సంపూర్ణ న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు.

మెడికల్ కాలేజీ భవన నిర్మాణ పనులు మరింత వేగవంతం..

మిగిలిన పనులను త్వరగా పూర్తిచేయాలి

విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి

.. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, ప్రతినిధి, ప్రభాతవార్త :

కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ శాశ్వత భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి, మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ఇప్పటికే దాదాపు పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను సకాలంలో పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేలా ఇప్పటికే అధికారులకు సూచించానని తెలిపారు. అధికారులు వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని వసతులు కల్పించాలని స్పష్టం చేశారు.కరీంనగర్ ఐడీఓసీలో బుధవారం రాత్రి వైద్య విద్య సంచాలకులు రమాదేవి, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ తఖీయుద్దీన్ ఖాన్‌తో కలిసి కలెక్టర్ భవన నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలి ఉన్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పనులను మరింత వేగవంతం చేసేందుకు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు...విద్యార్థులకు మెరుగైన వసతులు..శాశ్వత భవనం అందుబాటులోకి వస్తే వైద్య విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం లభిస్తుందని కలెక్టర్



పేర్కొన్నారు. కళాశాల భవనంతో పాటు హాస్టల్‌లోనూ అవసరమైన అన్ని సదుపాయాలు సమకూరుతాయని పేర్కొన్నారు. ఆ విధంగా విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించేలా బిల్డింగ్ నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు భవన నిర్మాణం, కళాశాల నిర్వహణకు సంబంధించి విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు...నాణ్యమైన వైద్య విద్యకు ప్రాధాన్యం..వైద్య విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి, భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించే ఉత్తమ వైద్యులుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఇందుకు అవసరమైన సదుపాయాలను సమకూర్చడం ముఖ్యమని పేర్కొన్నారు...నిరంతర పర్యవేక్షణ..మెడికల్ కాలేజీ భవన నిర్మాణ పనులపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మిగిలిన పనులను మరింత వేగవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. శాశ్వత భవనం త్వరగా అందుబాటులోకి వచ్చేలా అధికారులు నిర్దేశిత లక్ష్యంతో పనిచేయాలని ఆదేశించారు.

భీమన్న సేవలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి.

.వేములవాడ ప్రభాతవార్త

:వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని బుధవారం నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు,కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు,



వేద పండితులు స్వస్తితో స్వాగతం పలికారు. గర్భాలయంలోస్వామివారికి కోడె మొక్కు చెల్లించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకుఆశీర్వచనం చేయగాఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

రైతులకు ఖేతీ బచావో అభియాన్ పై అవగాహన

మంథని ప్రభాతవార్త:



మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో "ఖేతీ బచావో అభియాన్" కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించి రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నేల ఆరోగ్యం, సమతుల్య ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయం, పంటల వైవిధ్యం ఎల్నినో ప్రభావాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎ ఓ డాక్టర్ నవ్య మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని, పంట అవసరాలకు అనుగుణంగా సమతుల్యంగా ఎరువులను వినియోగించడం ద్వారా భూసారం పెంపొందించడంతో పాటు నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, రసాయన ఎరువుల మితిమీరిన వినియోగాన్ని తగ్గించాలని, సాగు ఖర్చులను తగ్గించి రైతులకు మెరుగైన ఆదాయం అందించేందుకు పంటల వైవిధ్యాన్ని పాటించాలని సూచించారు.కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగంలో ఎదురయ్యే అవకాశమున్న సమస్యలను వివరించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకోవాలని, రబీ సీజన్‌లో ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటిని ఆదా చేసుకోవడంతో పాటు పంట నష్టాలను తగ్గించుకోవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ అంజనీ మిశ్ర వ్యవసాయ విస్తరణ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ముత్తె అరవింద్ కల్యాణ్ (అభి) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అరవింద్ కల్యాణ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అదే గ్రామానికి చెందిన గోవిందుల సది ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో ఆయనను కూడా పుట్ట మధుకర్ పరామర్శించారు. సది ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి తను అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ మంథని చంటి, మాజీ సర్పంచ్ బుర్ర పద్మ శంకర్, పుల్లెల కిరణ్, నూనె కుమార్, దామెర శ్రీనివాస్, బొంకూరి పోచం తదితరులున్నారు.

స్నేహానికి సాయం తోడైంది....భాగ్యలక్ష్మి కుటుంబానికి ఆర్థిక భరోసా

రూ.52 వేల ఒక వంద ఆర్థిక సాయం అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతున్న తమ స్నేహితురాలికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు పూర్వ పదో తరగతి మిత్రులు.మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన మహంకాళి భాగ్యలక్ష్మి అనారోగ్యానికి గురికావడంతో విషయం తెలుసుకున్న ఆమె పదో తరగతి పూర్వ స్నేహితులు స్పందించారు.బుధవారం ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కుటుంబానికి అండగా నిలిచేందుకు రూ.52 వేల ఒక వంద ఆర్థిక సాయం అందజేశారు.కష్టకాలంలో స్నేహితురాలికి అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఆపదలో ఉన్నవారికి తమవంతు సహాయం అందించడం ద్వారా మానవతా విలువలను చాటుకోవచ్చని తెలిపారు.అనారోగ్యంతో బాధపడుతున్న భాగ్యలక్ష్మి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందించిన స్నేహితులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దలింగాపూర్ సర్పంచ్ గన్నేరం వసంత,జంగం రెడ్డిపల్లి సర్పంచ్ సునీత,ఉపసర్పంచ్ఎల్లవేణి రమేష్,తొడుపునూరి అర్చన,భారతి,యాదవ్వ,ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక గణిత ప్రశ్నావళిని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వచ్చే విద్యా సంవత్సరం దేశ వ్యాప్తంగా ప్రాథమిక స్థాయిలో మూడవ తరగతి విద్యార్థులకు నిర్వహించే పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ కు సంబంధించి విద్యార్థులను సన్నద్ధం చేసే ఉద్దేశంతో గత ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయ సమావేశంలో ఉపాధ్యాయులు సామర్థ్యాల వారీగా రూపొందించిన గణిత ప్రశ్నావళిని బుధవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నల నిధిని త్వరలోనే రూపొందించి విద్యార్థులచే సాధన చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ నవంబర్ నెలలో జరిగే పాఠశాల సముదాయ సమావేశంలో ఉపాధ్యాయులకు మిడ్ లైన్ పరీక్షల నిర్వహణపై అవగాహన కల్పించి, భాషా మరియు పరిసరాల విజ్ఞానానికి సంబంధించిన ప్రశ్నల నిధిని రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ మురళీ మనోహరచారి, జిల్లా ఎఫ్ ఎల్ ఎన్ సెల్ సభ్యులు సంధి శ్రీనివాస్ రెడ్డి, కడకుంట్ల అభయ్ రాజ్, గుండు విజయ్, దాసరి జయంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్ వితర

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.60 వేల విలువైన శవపేటిక కూలింగ్ మిషన్ అందజేత

కొడిమ్యాల, ప్రభాతవార్త: తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా కొడిమ్యాల మండలం తిప్పయిపల్లి గ్రామ పంచాయతీకి చెప్యాల గ్రామానికి చెందిన చెల్వూరి మహేష్‌భాగ్యలక్ష్మి దంపతులు సుమారు రూ.60 వేల విలువైన బాడీ ఫ్రీజర్ (శవాన్ని భద్రపరిచే కూలింగ్ మిషన్)ను అందజేశారు. తమ తల్లిదండ్రులైన దివంగత చెల్వూరి మోహిని, చంద్రయ్య జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో ఎవరైనా మృతి చెందినప్పుడు మృతదేహాన్ని భద్రపరిచేందుకు బాడీ ఫ్రీజర్ ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రామ ప్రజలకు అవసరమైన సమయంలో ఈ పరికరం అందుబాటులో ఉండటం ఎంతో ప్రయోజన కరమని గ్రామస్థులు పేర్కొన్నారు. దాతలు ముందుకొచ్చి గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్ అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ల్యాగల రాజేశం, ఉపసర్పంచ్ సంఘ అరవింద్, వార్డు సభ్యులు పర్లపెల్లి సురేష్, నరెడ్ల గౌతమ్ రెడ్డి, మాచర్ల సంతోష్, కోల కళ్యాణ్, బొక్కెన నరేష్, గ్రామస్థులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ పాలకవర్గం తరఫున చెల్వూరి మహేష్, భాగ్యలక్ష్మి దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంగామహేష్, గట్ల మల్లారెడ్డి, దారం రత్నాకర్ రెడ్డి, కుందనపల్లి మధుసూదన్ రెడ్డి, గట్ల రాజిరెడ్డి, సట్టు శ్రీనివాస్, దుబ్బాక శ్రీనివాస్, నాగరాజు, పరుశరాములు, రేగుల రాజశేఖర్, బాసం పరశురాములు, మాచర్ల నర్సయ్య, ఈగ ధర్మేందర్, దాసరి మహిపాల్, లక్ష్మణ్, దారం గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్స్ కార్మిక సంక్షేమ సెల్ నగర కన్వీనర్ గా కట్ట

గంగాధర్ జగిత్యాల టౌన్,ప్రభాత వార్త



భారతీయ జనతా పార్టీ లేబర్ సెల్ స్టేట్ కన్వీనర్ అంద శ్రీనివాస్ బుధవారం జగిత్యాల. లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మండల పట్టణ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సెల్ జగిత్యాల నగర శాఖ కన్వీనర్ గా వేల్పుల రవి. ఆటో డ్రైవర్స్ కార్మిక సంక్షేమ సెల్ నగర కన్వీనర్ గా కట్ట గంగాధర్ నీ నియమించడం జరిగింది ఈ సందర్భంగా నియామక పత్రం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కట్ట విజయ్ కుమార్ బిజెపి లేబర్ సెల్ జిల్లా కన్వీనర్, జిల్లా కో కన్వీనర్ బండారి ప్రభాకర్, రైతు కార్మికుల సెల్ మండల కన్వీనర్ బండారి గంగారెడ్డి, జాబితాపూర్ గ్రామ లేబర్ సెల్ కన్వీనర్ గంగారం పట్టణ రైతు కార్మిక సెల్ భారత లింగారెడ్డి. పట్టణ కో కన్వీనర్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

చింతకుంట చెరువు పరిరక్షణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలి

జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు, ప్రభుత్వ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల మున్సిపల్ పరిధిలోని చింతకుంట చెరువు పరిరక్షణకు సమగ్ర ప్రణాళిక రూపొందించి, తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ మున్సిపల్, నీటిపారుదల (ఇరిగేషన్) శాఖల అధికారులతో కలిసి చింతకుంట చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు ప్రస్తుత పరిస్థితి, పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, సంబంధిత అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. చెరువు పరిరక్షణకు అవసరమైన సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసి, చెరువు స్థలాన్ని కాపాడేందుకు తగిన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం నూతనంగా నిర్మించనున్న కోర్టు భవనాల సముదాయానికి కేటాయించిన స్థలాన్ని, అలాగే ఆర్డీవో కార్యాలయ భవన నిర్మాణానికి కేటాయించిన భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆయా స్థలాలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని, నిర్మాణ పనులకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లపై సమీక్షించారు. తదుపరి మున్సిపల్ పరిధిలోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పరిశీలించి, అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల అమలులో జాప్యం లేకుండా నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణతో పాటు, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్‌తో పాటు మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లప్పుడూ సమాజ సేవలో ముందంజలో రక్తదాన శిబిరం లో భాగస్వామ్యం

సేవయే లక్ష్యంగా ముందుకు సాగుతున్న శ్రీకృష్ణ ఫౌండేషన్..

రక్త దాతలను అభినందించి ప్రశంసాపత్రాలు అందజేసిన అధికారులు.



బీర్ పూర్ ప్రభాత వార్త. సమాజంలో ఏ చిన్న కష్టం వచ్చినా ముందుండే శ్రీకృష్ణ ఫౌండేషన్ సభ్యులు మరోసారి తమ గొప్ప మనసును చాటుకున్నారు. గతంలోనూ అనేక సామాజిక, సేవా కార్యక్రమాలతో ఎంతోమంది ప్రాణాలను, మన్ననలను పొందిన ఈ సంస్థ.. నేడు మరింత ముందుకు సాగుతూ ఆదర్శంగా నిలుస్తోంది. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలానికి తుంగూరు గ్రామానికి చెందిన శ్రీకృష్ణ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో, బీర్పూర్ పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఒక మెగా రక్తదాన శిబిరం లో పాల్గొన్నారు. జగిత్యాల జిల్లాలో ఈ రక్తదాన శిబిరం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. నిస్వార్థ సేవలకే మారుపేరు శ్రీకృష్ణ ఫౌండేషన్: ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై స్పందించడమే కాకుండా, ఆరోగ్య శిబిరాలు మరియు రక్తదాన కార్యక్రమాల ద్వారా ఎంతోమందికి ప్రాణదాతలుగా మారుతున్న శ్రీకృష్ణ ఫౌండేషన్ సేవలు నిజంగా ప్రశంసనీయం. ఈ రక్తదాన శిబిరంలో ఫౌండేషన్ సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తం దానం చేయడం ద్వారా యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు శ్రీకృష్ణ ఫౌండేషన్ సభ్యుల సేవా దృక్పథాన్ని కొనియాడారు. రక్తం దానం చేయడం వల్ల ఒకరి ప్రాణాలను కాపాడిన పుణ్యం దక్కుతుందని, ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న ఈ మహత్కార్యం ఎప్పటికీ అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలు నాగరాజు, సింహాద్రి, సత్యం, స్వామి, మొగిలి, మహేష్, మరియు వినోద్ ల కు అధికారులు ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, బీర్ పూర్ మండల ఎస్ ఐ రాజు, మరియు సత్యనారాయణ, శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అజయ్ పోలీసులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్.కే.ఎన్.ఆర్. కళాశాలలో "నషాముక్తి భారత్" అవగాహన సదస్సు

జగిత్యాల టౌన్.ప్రభాత వార్త..



జాతీయ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్. కే. ఎన్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "నషాముక్తి భారత్" అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు,వైద్య బృందం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణా మాలను వివరించారు. క్షణికమైన ఆనందం కోసం డ్రగ్స్ అలవాట్లకు లోనుకాకుండా, శాశ్వతమైన సంతోషం కోసం చదువులో మంచి ర్యాంకులు సాధించాలని, క్రీడలు, వ్యాయామం ద్వారా ఉల్లాసంగా గడపాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం తాము ఎప్పటికీ మాదక ద్రవ్యాలకు గురికామని,అటువంటి అలవాట్లు ఉన్న ఇతరుల్లోనూ అవగాహన కల్పిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.తదనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించిన అనంతరం, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ లైవ్ ప్రోగ్రామ్‌ను విద్యార్థులకు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ భీమనాథుని ఉమాదేవి,సభ్యులు కృష్ణా రెడ్డి,రవిబాబు, మధుకర్,డివ్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ శ్రీనివాస్,వారి వైద్య బృందం,కళాశాల ప్రిన్సిపల్ డి.నాగభూషణం, విద్యార్థి కౌన్సిలర్ శ్రీహరి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ప్రారంభం

ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా మెండు సతీష్ నియామకం..



బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.)ను ప్రారంబి. స్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వంగల రామకృష్ణ తెలిపారు. విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు సమాజ సేవ పట్ల అవగాహన కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కళాశాల అర్థశాస్త్ర ఉపన్యాకులు మెండు సతీష్‌ను ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా నియమిస్తూ శాతవాహన విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఈ. మనోహర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. కొత్తగా నియమితులైన సతీష్ కు కళాశాల ప్రిన్సిపాల్, తోటి ఉపన్యాకులు మరియు బోధనేతర సిబ్బంది ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.